ప్రజాశక్తి
బుధవారం 13 డిసెంబర్ 2023
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

సమ్మెలో అంగన్‌వాడీలు

- విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో అన్ని ప్రాజెక్టు కార్యాలయాల వద్ద నిరసనలు
- వందలాది మంది హాజరు

విశాఖ నగర పరిధి మర్రిపాలెంలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

తమ సమస్యలను పరిష్కరించాలంటూ అంగన్‌వాడీలు మంగళవారం నుంచి చేపట్టిన సమ్మె విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో తొలిరోజు విజయవంతమైంది. అన్ని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాల వద్ద ఆందోళనలు జరిగాయి. తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ పెద్దపెట్టున అంగన్‌వాడీలు నినదించారు. వేతనాలుపెంచాలని, గ్రాట్యూటీ, పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. విశాఖ నగరంలోని మర్రిపాలెం వద్ద జరిగిన కార్యక్రమానికి పలువురు అంగన్‌వాడీలు చంటిపిల్లలను ఎత్తుకుని మరీ వచ్చారు. వి.మాడుగులలో జరిగిన కార్యక్రమంలో సిఐటియు అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు, విశాఖ జిల్లా భీమిలిలో జరిగిన కార్యక్రమంలో సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ పాల్గొని మాట్లాడారు. కశింకోటలో జరిగిన కార్యక్రమంలో సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం మద్దతు తెలిపి మాట్లాడారు. ఈసారి అన్ని అంగన్‌వాడీ సంఘాలూ సమ్మెకు దిగడంతో ఎక్కడా కేంద్రాలు తెరుచుకోలేదు.

వార్తలు 8లో..

అనకాపల్లి జిల్లా కె.కోటపాడులో నినదిస్తున్న అంగన్‌వాడీలు

హుషారుగా యువగళం

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి, నక్కపల్లి విలేకరి

అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో రెండో రోజు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర హుషారుగా సాగింది. సోమవారం సాయంత్రం తుని నుంచి పాయకరావుపేటలోకి లోకేష్ పాదయాత్ర ప్రవేశించింది. ఆ రాత్రి పాయకరావుపేట మండలం నామవరంలో బస చేసిన ఆయన సోమవారం ఉదయం అక్కడ నుంచి యాత్ర ప్రారంభించి నక్కపల్లి మండలంలోని దేవవరం, వడ్డిమెట్ల, గొడిచర్ల, ఉద్దండపురం, వేంపాడు, చినదొడ్డికళ్లు మీదుగా జాతీయ రహదారిపై కొనసాగింది. మంగళవారం నాటికి ఆయన యాత్ర 220వ రోజుకు చేరుకుంది. యాత్రకు అగ్రభాగాన లోకేష్, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత, టిడిపి ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ సహా నియోజకవర్గ నాయకులు ఉన్నారు. వీరి వెనుక కార్యకర్తలు నడిచారు. రహదారి పక్కనున్న గ్రామాల్లో కార్యకర్తలు లోకేష్ మెడలో పూలదండలు వేసి స్వాగతం పలికారు. తమ సమస్యలను విన్నవించారు.

చిన్నదొడ్డిగల్లులో మహిళలతో ముఖాముఖి మాట్లాడారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు, ప్రతియేటా జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడం, డీఎస్సీ నియామకాలు చేపట్టకపోవడం, కుటుంబ ఆర్థిక సమస్యలు, పథకాలు అమల్లోని లోపాలను లోకేష్ దృష్టికి మహిళలు, నిరుద్యోగ యువత

మిగతా 2లో..

పాదయాత్రలో మహిళలతో కరచాలనం చేస్తున్న నారా లోకేష్

ఐద్వా సమావేశాలను జయప్రదం చేద్దాం

వార్త మెయిన్‌లో..

రైల్వే వ్యాగన్ వర్క్‌షాపు కార్మికుల ధర్నా

వార్త 4లో..

వృత్తి పన్ను రద్దు చేయాలని వినతి

వార్త 4లో..

దేదీప్యమానంగా దీపోత్సవం

వార్త 4లో..

చిత్రకళా ప్రదర్శనను తిలకిస్తున్న నగర వాసులు

ఆలోచింపజేసిన పాలస్తీనా సంఘీభావ చిత్రకళా ప్రదర్శన

ప్రజాశక్తి - కలెక్టరేట్ : పాలస్తీనాకు సంఘీభావంగా ఆంధ్ర యూనివర్సిటీ ఫైన్ ఆర్ట్స్ స్టూడెంట్స్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ సమీపానగల అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో 'జాతి వివక్షతకు వ్యతిరేకంగా' శీర్షికన చేపట్టిన చిత్రకళా ప్రదర్శన అందరినీ ఆలోచింపజేసింది. యుద్ధం మానవ జీవితాలను ఎంతలా ఛిద్రం చేస్తుందో బొమ్మల ద్వారా ఎయు ఫైన్ ఆర్ట్స్ విద్యార్థులు తెలియజేశారు. గాజాలోని హృదయ విదారక పరిస్థితులను కళ్లకు కట్టినట్టు చూపారు. మంగళవారం ఈ చిత్ర కళా ప్రదర్శనను ఐద్వా జాతీయ నాయకులు ఎస్.పుణ్యవతి, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ప్రభావతి, రమాదేవి, అల్లూరి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల ఇన్‌ఛార్జి జిఎస్.రాజేశ్వరరావు, తదితరులు సందర్శించారు. ఈ ప్రదర్శన మంగళవారం ప్రారంభమవగా ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ, ఆంధ్రా యూనివర్సిటీ ఫైన్ ఆర్ట్స్ డిపార్టుమెంట్ రిటైర్డ్ ప్రొఫెసర్ టి.సుధాకర్‌రెడ్డి, ఎయు పొలిటికల్ సైన్స్ విభాగం మాజీ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం.నళిని, అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం కోశాధికారి విఎస్.పద్మనాభరాజు పాల్గొన్నారు. అమెరికా అండతో ఇజ్రాయిల్ పాలస్తీనాపై ఎంతలా విరుచుకుపడిందో

మిగతా 2లో..

స్టీల్‌ప్లాంట్ రక్షణకు ధూం ధాం

సినీ నటుడు ఎల్‌బి శ్రీరామ్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని కోరుతూ ప్రజానాట్యమండలి నిర్వహిస్తున్న ధూం ధాం కార్యక్రమం విజయవంతం కావాలని, ప్రముఖ రచయిత, లఘు చిత్ర దర్శకులు, సినీ నటుడు ఎల్‌బి శ్రీరామ్ అన్నారు. డాబాగార్డెన్స్‌లోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ధూం ధాం పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉక్కు పరిరక్షణ కోసం ప్రజానాట్యమండలి ఆధ్వర్యాన ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు గాజువాకలో జరుగుతున్న ధూం ధాం కార్యక్రమం ద్వారా స్టీల్ ప్లాంట్‌ను రక్షించుకోవాలని ప్రజలకు కళాకారులు తెలియజేయాలని, స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం ఐక్యంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కో-డైరెక్టర్ బి.సూర్యనారాయణ, ప్రజానాట్యమండలి

మిగతా 2లో..

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎల్‌బి.శ్రీరామ్ తదితరులు

శ్రద్ధాంజలి

చెరగని చిరునవ్వుతో...
కల్మషం ఎరుగని నిండుమనసుతో...
అందరి హృదయాల్లో ఆత్మీయులుగా
నిలిచిన మీరు భౌతికంగా
మా మధ్య లేకపోయినా,
మీ యొక్క మమతానురాగాలను
మా హృదయాల్లో శాశ్వతంగా
నింపిన మీ పవిత్ర ఆత్మకు
శాంతి చేకూరాలని
భగవంతుడ్ని ప్రార్థిస్తూ....

కీ॥శే॥ రెడ్డి దేవుడమ్మ
మరణం : 23-11-2023

భర్త : రెడ్డి సింహాద్రప్పడు
మరిది: నారాయణమూర్తి

కుమారులు :	కోడళ్ళు :	మనవరాళ్లు	మనవళ్ళు
ఆర్.ఎస్.ఎన్.మూర్తి	లక్ష్మి	తేజ	రవి
ఆర్. గోవింద	గోవిందమ్మ	చందన	రాహుల్
ఆర్.మంగునాయుడు	వేణు పాప		సాయి
ఆర్. పైడినాయుడు	శ్యామల		అభి
ఆర్. జోగినాయుడు	రత్నం		లాలిక్ లోచన్

చెల్లెలు : ఎ. రాము తోటి కోడలు : ఆర్. రాము
కుమార్తెలు : కుమారి, సంతోషి
దేవాన్ష్
ఉజ్వల్

పెద్దకర్మ : తేది 13-12-2023ది బుధవారం మధ్యాహ్నం 12 గం॥ల నుంచి విజయనగరం జిల్లా, వేపాడ మండలం, నల్లబిల్లి గ్రామం మా స్వగృహమందు

మొదటి పేజీ తరువాయి..

హుషారుగా 'యువగళం'

తీసుకెళ్లారు.

నర్సీపట్నం నియోజకవర్గం తామర గ్రామానికి చెందిన పెద్దపల్లి లక్ష్మి తన 25 ఏళ్ల కుమారుడు చనిపోయిన తరువాత కుటుంబం పడుతున్న ఇబ్బందులను వివరించింది. దీనిపై స్పందించిన ఆయన లక్ష్మి కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. వికలాంగులు వెంకటలక్ష్మికి స్కూటీ అందిస్తానని ప్రకటించారు. పరిశ్రమలు తీసుకొచ్చి మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. చిన్నదొడ్డిగల్లు పలువురితో సెల్ఫీ దిగారు.

లోకేష్‌ను కలిసిన విసిఐసి భూ నిర్వాసితులు

నక్కపల్లి మండలం వేంపాడులో వైజాగ్-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ భూ నిర్వాసితులు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇప్పించి ఆదుకోవాలని కోరారు. జిఒ 268 ప్రకారం చెట్లకు నష్టపరిహారం ఇప్పించాలని వినతిపత్రం ఇచ్చారు.

తమలపాకుల రైతుల వినతి

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్ట పోయిన సత్యవరం, మాసాహేబ్‌పేట, అరట్లకోట, మంగవరం, పెదరామభద్రపురం, కొత్తూరు, శ్రీమపురం తమలపాకు రైతులు పరిహారం అందించాలని వినతిపత్రం ఇచ్చారు. దేవరంలో ఉత్తరాంధ్ర యాదవులను బిసి-డి గ్రూపు నుండి బిసి-బిలో చేర్చాలని వినతిపత్రం సమర్పించారు.

16.8 కిలోమీటర్ల నడక

మంగళవారం 16.8 కిలోమీటర్లు నడిచారు. దీంతో 3023.7 కిలోమీటర్లు పూర్తయింది. కాగిత, న్యాయంపూడి, వెదుళ్లపాలెం, నక్కపల్లి జంక్షన్, కృష్ణగోకులం ఉడా లేఅవుట్‌కు చేరుకొని రాత్రి బస చేశారు. మండలంలోని చీడిక గిరిజనులు గొడిచెర్ల జాతీయ రహదారిపై ఇదో షెడ్యూల్‌లో చేర్చాలని, జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలని, గొడిచెర్ల మాల కులస్తులు ఎటువంటి ఉపాధిలేక ఇబ్బందులు పడుతున్నామని, అంగన్వాడీ కార్యకర్తలు అంగన్వాడీల జీతాలు పెంచాలని, గ్రాట్యుటీ, పెన్షన్ అమలు చేయాలని వినతిపత్రం సమర్పించారు.

ఆలోచింపజేసిన పాలస్తీనా సంఘీభావ చిత్రకళా ప్రదర్శన

తెలిపారు. అక్కడ ప్రశాంత వాతావరణం నెలకొనాల్సిన అవసరముందన్నారు. ఈ చిత్ర కళ ప్రదర్శనకు ఎస్.అజయ్, ఛరిష్మా, తిరుపతి, ఇంతియాజ్, శ్రీదేవి, కావ్యశ్రీ, సమీరా, కావ్య, జీనత్, వేలాంగిణి తదితరులు నిర్వాహకులుగా వ్యవహరించారు.

స్టీల్‌ప్లాంట్ రక్షణకు ధూం ధాం

స్టీల్‌ప్లాంట్ సీనియర్ కళాకారులు శంకరరావు, జిల్లా కార్యదర్శి ఎం.చంటి, జిల్లా కమిటీ సీనియర్ నాయకులు వై.అప్పారావు పాల్గొన్నారు. ధూం ధాం కార్యక్రమం వివరాల కోసం 9100550706 నెంబర్‌ను సంప్రదించాలని కార్యదర్శి ఎం.చంటి సూచించారు.

సీతంరాజు చొరవతో...

ముస్లిం బాధితులకు ఆర్థిక న్యాయం

ప్రజాశక్తి - విశాఖపట్నం : ఓ ప్రమాదంలో మరణించిన ముస్లిం ఇంటి యజమాని కుటుంబ బాధితులకు నగరంలోని దక్షిణ నియోజకవర్గ వైసిపి నాయకులు, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ చొరవ చేసి ఆర్థిక సహకారం అందజేతలో తోడ్పడ్డారు. విశాఖ ఉమ్మడి జిల్లా అచ్యుతాపురం యూనిపార్ట్ కంపెనీలో పనిచేస్తూ జులై 28న ప్రమాదవశాత్తూ మొహమ్మద్ ఆలీ మృతిచెందారు. మృతునికి భార్య నసీమ, ఏడాది వయసుగల కుమారుడు ఉన్నారు. ఈ ప్రమాదానికి సంబంధించి నష్టపరిహారం అందించడంలో కంపెనీ యాజమాన్యం సక్రమంగా స్పందించకపోవడంతో పాటు తీవ్ర జాప్యం చేసిన విషయాన్ని విశాఖ 39వ వార్డు ముస్లిం మైనారిటీ సీనియర్ నాయకులు అఫ్సర్ ఖాన్ ద్వారా సుధాకర్ తెలుసుకున్నారు. తక్షణమే ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే కన్నబాబురాజుతో మాట్లాడి పరిహారం రూ.17.16లక్షలు బాధితులకు అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో సదరు ముస్లిం కుటుంబం మంగళవారం సీతంరాజు సుధాకర్ ఇంటికి వచ్చి కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

ముగిసిన సర్ సొరాబ్జీ మెమోరియల్ క్రికెట్ లీగ్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ జోన్ ఆధ్వర్యాన విశాఖపట్నంలో నిర్వహించిన సర్ సొరాబ్జీ పోచ్కన్వాలా మెమోరియల్ సెంట్రలైట్స్ క్రికెట్ లీగ్-2023 పోటీలు విజయవంతంగా ముగిసాయి. ఈ పోటీలను హైదరాబాద్ జోనల్ హెడ్ ధారాసింగ్ నాయక్, విశాఖపట్నం రీజనల్ హెడ్ నరేష్ కుమార్ అహిర్వార్ ప్రారంభించారు. ఈ పోటీల్లో విశాఖపట్నం, హుబ్లీ, బెంగళూరు, గుంటూరు, విజయవాడ, హైదరాబాద్, వరంగల్ జట్లు పోటీపడ్డాయి. విజయవాడతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో గుంటూరు జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రీజనల్ హెడ్ వివేక్ వాత్సవ, వరంగల్ రీజనల్ హెడ్ పంకజ్ కుమార్, గుంటూరు రీజనల్ హెడ్ శ్రీజయ్ మండపె, ఎజిఎమ్ అనుపమ్ అవాద్వల్, ఇతర బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగాన్ని కాపాడుకుందాం

ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందామని ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతి అన్నారు. విశాఖపట్నంలో ఫిబ్రవరి 23 నుంచి 25వ తేదీ వరకు జరిగే ఐద్వా జాతీయ సమావేశాల నేపథ్యంలో మంగళవారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఆహ్వాన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పుణ్యవతి మాట్లాడుతూ, విశాఖపట్నానికి ప్రభుత్వ రంగ సంస్థలు గుండె కాయలాంటివి అన్నారు. అలాంటి గుండె ఊపిరి ఆపేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కుట్రను త్రిప్పి కొట్టటంలో నిరంతరం ఐద్వా అగ్రభాగాన నిలబడి పోరాడుతుందన్నారు. గతంలో కూడా ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడటంలో ముందుబాగాన ఉండి ప్రవేటు పరం కాకుండా కాపాడిన విషయాన్ని గుర్తుచేశారు.

ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి మాట్లాడుతూ, మన మధ్య అంతరాలు సృష్టిస్తున్న ప్రభుత్వాల కుయుక్తులను ఎదిరించి నిలబడాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ పాలకులు చరిత్రను వక్రీకరిస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు. ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను బలపరచాలని డిమాండ్ చేశారు. తిండి మానవ హక్కుగా ఉండాలన్నారు. మద్యం పెరిగిందని, మహిళలపై హింస పెరుగుతోందని, వీటిని నివారించటంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. దీనిని ప్రశ్నించుటకు, ప్రతిఘటించుటకు ఈ సమావేశాలు వేదిక కానున్నాయన్నారు. నాణ్యమైన విద్యనందిస్తే అమ్మ ఒడి అవసరమే లేదన్నారు. అన్ని తరగతులు, కులాల విద్యార్థులు ఒకే పాటశాలలో చదివే చదువు కావాలన్నారు. ఇటువంటి విద్యా విధానాన్ని తిరగ రాసేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఎన్‌సిఆర్‌బి నివేదిక ప్రకారం మహిళలపై నేరాల్లో మన రాష్ట్రం ఆరవ స్థానంలో ఉందన్నారు. పోస్కో కేసుల్లో కూడా విచారణ జరిగే సరికి 20 సంవత్సరాలు పడుతుందన్నారు. దిశ బిల్లును పాస్ చేయకుండా పక్కన పెట్టారని తెలిపారు. మహిళల భద్రత పట్ల నిర్లక్ష్యంగా ఉన్నారని ఆరోపించారు. రాష్ట్రంలో మద్య నిషేధం తెస్తామని ఎన్నికల హామీ ఇచ్చి, గెలిచిన తర్వాత మరిన్ని షాపులు పెరిగాయని, దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డ్వాక్రా సంఘాలకు ఇస్తున్న సున్నా వడ్డీ కూడా మోసమే అన్నారు. ఈ సమస్యలపై మనం ప్రజల్లో చర్చించాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తే ఉపయోగ పడుతుందన్నారు. ఇంటింటికీ వెళ్లే ప్రయత్నం కూడా మహిళల సంఘం చేయాలని, సభ్యత్వం పెంచాలని, మహిళల సంఘం పత్రిక, చైతన్య మానవికి చందాదారులను చేర్పించాలని, చదివించాలని కోరారు. సమావేశంలో ప్రొఫెసర్ నిర్మల, సిఐటియు విశాఖ జిల్లా అధ్యక్షులు కెఎం.శ్రీనివాస్, ఐలు ప్రతినిధి రామాంజనేయులు, ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి, వివిధ ప్రజాసంఘాల నేతలు మాట్లాడారు. ఐద్వా జిల్లా అధ్యక్షులు బి.పద్మ అధ్యక్షత వహించిన సమావేశంలో ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రియాంక, నాయకులు విమల, వేణు, వరలక్ష్మి, లక్ష్మి, పుష్ప, భారతి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి మార్గశిర మాసోత్సవాలు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : బురుజుపేటలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో బుధవారం నుంచి మార్గశిర మాసోత్సవాలు ప్రారంభమవుతున్నాయి. ఉత్సవాలకు సంబంధించిన వివరాలను జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్ సమక్షంలో మంగళవారం జరిగిన సమావేశంలో దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి కె.శిరీష మీడియాకు వివరించారు. ఉత్సవాలను బుధవారం ఉదయం 8 గంటలకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రారంభించనున్నారని తెలిపారు. వచ్చే నెల 11వ తేదీ వరకు జరగనున్న ఈ ఉత్సవాలకు ఉత్తరాంధ్ర ప్రాంతాలతో పాటు రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు ఆరు లక్షల మంది భక్తులు అమ్మవారిని దర్శించు కునేందుకు హాజరుకావచ్చనే అంచనాతో ఏర్పాట్లుచేసినట్లు పేర్కొన్నారు. దర్శనానికి విచ్చేసే భక్తుల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లతో పాటు తాగు నీరు, వైద్య శిబిరాలు, తాత్కాలిక పోలీసు రాణా, గట్టి పోలీసు బందోబస్తు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉచిత బస్సులు

వికలాంగులు, చంటి పిల్లల తల్లుల కోసం కొత్త రోడ్డు జంక్షన్ నుంచి ఉచిత ఆటో, గాజువాక, సింహాచలం, మధురవాడ ప్రాంతాల నుంచి భక్తుల కోసం ఉచిత బస్సులను ఆర్‌టిసి ఏర్పాటు చేసినట్లు శిరీష తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 7 నుంచి 9 గంటల వరకు ప్రముఖుల కోసం దర్శన ఏర్పాట్లు, వికలాంగులకు ప్రత్యేక క్యూలైన్లు, ఏర్పాటుచేసినట్లు చెప్పారు.

యువ గళం ముగింపు సభ ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : యువగళం ముగింపు సభ ఏర్పాట్లపై మంగళవారం టిడిపి జిల్లా కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. సభకి విచ్చేసే నాయకులు, కార్యకర్తలకు కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్షించారు. సమావేశంలో పార్టీ జోన్ -1 కో-ఆర్డినేటర్ దామచర్ల సత్య, బుద్దా వెంకన్న, మాజీ మంత్రులు బండారు సత్యనారాయణమూర్తి, కొండ్రు మురళి, విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, పివిజిఆర్.నాయుడు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్రయాదవ్,విశాఖ పార్లమెంటరీ ఇన్‌ఛార్జి ఎం.శ్రీభరత్ తదితరులు పాల్గొన్నారు.

పంచవైష్ణవి క్షేత్ర దర్శనాలకు ఆర్‌టిసి సర్వీసులు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : మార్గశిర మాసంలో భక్తుల కోసం పంచవైష్ణవి క్షేత్రాలైన ద్వారకా తిరుమల, అంతర్వేది, అప్పన్నపల్లి, ర్యాలీ (శ్రీ జగన్మోహిని కేశవ స్వామి) అన్నవరం (శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి) దర్శనాలకు ఆర్‌టిసి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎ.అప్పలరాజు తెలిపారు. మార్గశిర మాసంలో ప్రతి శనివారము సాయంత్రం 5 గంటలకు ద్వారకా బస్సు స్టేషన్ నుంచి 2 బస్సులు బయలుదేరుతాయని పేర్కొన్నారు. ఈ సర్వీసులకు సూపర్ లగ్జరీ ప్రయాణపు ఛార్జి ఒక్కరికి రూ.1,700, అల్ట్రా డీలక్స్ ప్రయాణపు ఛార్జి ఒక్కరికి రు.1,650 ఉంటుందని వివరించారు. మరిన్ని వివరాలకు 9959225602, 7382921540, 9959225594, 9100109731 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల సహాయార్థం.. సిఎంఆర్ రూ.4.80 లక్షల విరాళం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : జిల్లాలోని ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించేందుకు సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ రూ.4.80 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జునకు మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో అందజేశారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఈ నిధులను అందజేసినట్లు వెంకటరమణ జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. జిల్లాలోని ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ఈ నిధులు ఉపయోగపడాలని, అవసరమైతే మరిన్ని నిధులు వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా సిఎంఆర్ అధినేతను కలెక్టర్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలోని మరింత మంది వ్యాపారవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఆరోగ్య పరుగు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : విశాఖలో ఈ నెల 14 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించే ఆర్గానిక్ మేళాను పురస్కరించుకుని మంగళవారం బీచ్ రోడ్డులో ఆరోగ్య పరుగు నిర్వహించారు. ఈ సందర్భంగా కర్షక దేవోభవ ప్రాజెక్ట్ జాతీయ చైర్మన్, తెలుగుదేశం నాయకులు ఆడారి కిషోర్‌కుమార్ మాట్లాడుతూ, స్వచ్ఛమైన పంటలను ప్రజలకు అందించి, ఆరోగ్యాన్ని కల్పించాలని ఆర్గానిక్ మేళా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. రైతులు పండించే స్వచ్ఛమైన ఆరోగ్యకర పంటలను ఈ మేళా లో ప్రదర్శిస్తారని తెలిపారు. ఈ ఆర్గానిక్ మేళా ఎయు ఇంజనీరింగ్ మైదానంలో జరుగుతుందని పేర్కొన్నారు. ప్రకృతి ఆధారిత పంటలను విస్తారంగా పండించడం ద్వారా జల, వాయు, భూమి కాలుష్యాన్ని నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 14వ తేదీన ఉత్తరాంధ్ర రైతుల సమావేశం, 15న గ్రాడ్యుయేట్ రైతుల సమావేశం, 16న ఆర్గానిక్ వ్యాపారాలు, 17న మిద్దె తోట రైతులతో సమావేశాలు ఉంటాయని తెలిపారు.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE cum Mahila Court AT : VISAKHAPATNAM
I.A. 238/2022 in O.S. 374/2014
Between:
Smt. Anga Madhuri ...Petitioner/Plaintiff
And
Sri Anga Sudhakar and another ...Respondents/Defendants
NOTICE
To,
R-1: Sri Anga Sudhakar, S/o. Atchutha Rao, Hindu, aged about 44 years, R/at D.No.12-14-17, Prakasharao Peta, Maharanipeta, Visakhapatnam.
R-2: Smt. Anga Venkata Lakshmi @ Lakshmi, W/o.Sudhakar,Hindu, aged about 35 years, Rest-do-
Please take notice that the above-named petitioner has instituted the above I.A. against you and the matter stands posted to **22-12-2023** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **22-12-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the petition will be heard and determined in your absence, exparte as per law.
(By Order of the Hon'ble Court)
ANURADHA PAPPU
Advocate, Visakhapatnam.

స్టీల్ కార్మికుల సమస్యలపై వినతి

ప్రజాశక్తి - ఉక్కునగరం : కార్మికుల సమస్యలను జాతీయ ఎస్‌సి కమిషన్ సభ్యులు సుభాష్ రామ్‌నాథ్ పార్థి దృష్టికి స్టీల్‌ప్లాంట్ ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్ నాయకులు తీసుకెళ్లారు. స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేసి ప్రభుత్వ రంగ సంస్థగా కొనసాగించడం ద్వారా రిజర్వేషన్లు కొనసాగి, సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. నాలుగేళ్లుగా స్టీల్‌ప్లాంట్‌లో ప్రమోషన్లు లేకపోవడంతో ఉన్నత పదవులు పొందకుండానే ఉద్యోగ విరమణ చేయాల్సి వస్తోందని, కమిషన్ జోక్యం చేసుకుని సత్వరమే ప్రమోషన్స్ ఇచ్చేలా ఆదేశాలివ్వాలని కోరారు. స్టీల్‌ప్లాంట్‌కు దాదాపు 18వేలు మంది కాంట్రాక్టు కార్మికుల్లో ఒక్కశాతమైన ఎస్‌సి,ఎస్‌టిలు లేరని,దీనిపై స్పందించాలని కోరారు. జూనియర్ ఆఫీసర్ టెస్ట్ నిర్వహించి వెంటనే ప్రమోషన్లు కల్పించాలని కోరారు. ప్రమాదంలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు బీమా చెల్లింపులో జాప్యం చేస్తున్న న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీపై కమిషన్ చర్యలు చేపట్టాలని ఫిర్యాదు చేశారు. స్టీల్‌ప్లాంట్ ఎస్‌సి, ఎస్‌టి సంఘ నాయకులు బొండా తౌడన్న, బయ్యే మల్లయ్య, ఎస్ సత్యనారాయణ, దాసరి పుల్లారావు, ఎస్ మోహన్ బాబు, ఫణింద్రబాబు, గణేష్, ఎల్‌వి రమణ, కెవి రత్నం బీడీ నాయక్, అప్పారావు పైడి కొండలరావు. ఎస్‌సి,ఎస్‌టి లైజన్ ఆఫీసర్ వి తిరుపతిరావు, సెల్ ఆఫీసర్ ఎన్ఎస్ఆర్ఎం ప్రసాద్ పాల్గొన్నారు.

బాధితులకు జాతీయ ఎస్‌సి కమిషన్ అండ

సీతమ్మధార : దొమ్మేరులో మృతి చెందిన దళిత యువకుడు బొంత మహేంద్ర, కోడికత్తి కేసులో బాధితుడు శ్రీను కుటుంబాలకు జాతీయ ఎస్‌సి కమిషన్ అండగా ఉంటుందని కమిషన్ సభ్యుడు సుభాష్ పార్థీ భరోసానిచ్చారు. మంగళవారం నోవాటెల్ హోటల్‌లో జాతీయ ఎస్‌సి కమిషన్ సభ్యుడు సుభాష్‌ను విదసం ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు ఆధ్వర్యంలో దొమ్మేరులో మృతి చెందిన దళిత యువకుడు బొంత మహేంద్ర సోదరుడు రమేష్, కోడికత్తి కేసు నిందితుడు జనపల్లి శ్రీనివాసరావు సోదరుడు సుబ్బరాజు కలిసి వినతిపత్రాలను అందజేసి, న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యుడు సుభాష్‌కు విదసం వెంకటరావు పూర్తి వివరాలను తెలియజేశారు. దొమ్మేరులో బొంత మహేంద్ర చావుకు కారణమైన వారిని 20రోజులైనా అరెస్ట్ చేయకుండా ఉద్దేశ్యపూర్వకంగా పోలీసులు తాత్సారం చేస్తున్నారని దోషులు కోర్టును మభ్యపెట్టి బెయిల్ పొందేలా చేశారన్నారు. అట్రాసిటీ కేసు దర్యాప్తులో నిర్లక్ష్యం వహించిన పోలీసులపై సెక్షన్ 4 కింద చర్యలు చేపట్టాలని కోరారు.

కోడి కత్తి కేసులో జైల్లో ఉన్న నిందితుడు శ్రీనివాసరావు జైలు అధికారులు అనుమతితో పెట్టుకున్న దరఖాస్తును కమిషన్‌కు వెంకటరావు అందజేశారు. ఈ కేసులో కుట్ర, టెర్రరిస్ట్ జాడలు లేవని ఎన్ఐఎ స్పష్టం చేసిన నేపథ్యంలో కేసును ఎన్ఐఎ నుంచి ఎపి పోలీసులకు బదలాయించాలని కోరారు. దీనిపై కమిషన్ సభ్యులు సుభాష్ పార్థీ సానుకూలంగా స్పందించారని వెంకటరావు తెలిపారు. కార్యక్రమంలో విదసం తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్ బొంత శ్యామ్, రవి ప్రకాష్, బొంత బోసుబాబు, బేరి నాగేశ్వరరావు, బూల భాస్కరరావు, మూర మహేష్, బంటు కృష్ణారావు, బల్ల కుమార్, దొమ్మేరు, ముమ్మిడివరం నుంచి బాధితుల బంధువులు పాల్గొన్నారు.

ఎస్‌సి కమిషన్ సభ్యుడిని కలిసిన స్టీల్ ఎస్‌సి,ఎస్‌టి అసోసియేషన్

మహోన్నత నటుడు మారుతీరావు

- ఎల్‌బి.శ్రీరామ్‌కు గొల్లపూడి స్మారక పురస్కారం

ప్రజాశక్తి- సీతమ్మధార : గొల్లపూడి మారుతీరావు గొప్ప నటుడని, తన నటనతో ప్రేక్షకులను ఎంతగానో మెప్పించారని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు అన్నారు మంగళవారం పౌర గ్రంథాలయంలో చెన్నై నవ సాహితీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రముఖ నటుడు ఎల్‌బి శ్రీరామ్‌కు డాక్టర్ గొల్లపూడి మారుతీరావు స్మారక పురస్కార ప్రదానం చేశారు. ఈ సందర్భంగా దాడి వీరభద్రరావు మాట్లాడుతూ గొల్లపూడి మారుతీరావు ఎటువంటి పాత్రకైనా దానిలో పరకాయ ప్రవేశం చేసి, దానికి జీవం పోసి ప్రేక్షకుల మనుష్యులను రంజింప జేశారన్నారు. అటువంటి మహోన్నత వ్యక్తి పేరు మీద నటులు ఎల్‌బి శ్రీరామ్‌కు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. అవార్డు గ్రహీత ఎల్‌బి.శ్రీరామ్ మాట్లాడుతూ గొల్లపూడి మారుతీరావుతో తనకున్న అనుబంధాన్ని వివరించారు. మారుతీరావుతో కలిసి నటించిన ఎన్నో చిత్రాలు తనకు మధురానుభూతినిచ్చి, తీపి జ్ఞాపకాలుగా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా గొల్లపూడి మారుతీరావు, ఎల్‌బి.శ్రీరామ్ నటించిన పల్లకి సినిమాను ప్రదర్శించారు. కార్యక్రమంలో నటులు ఎస్‌కె.మిశ్రా, గొల్లపూడి రామకృష్ణ, దామర వెంకట సూర్యారావు, అన్నం నారాయణ, సుహాసిని, ఆనంద్, మేడ మస్తాన్ రెడ్డి, పెంట అనిల్‌కుమార్ దాడితోట గోపీచంద్ పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణపై సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ భాస్కరరెడ్డి

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, ఆర్‌డిఒ ఎస్.భాస్కరరెడ్డి సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణపై చర్చించారు. ఇవిఎంల వినియోగంపై అవగాహన కల్పించారు తహసీల్దార్ సిహెచ్‌వి రమేష్, ఎన్నికల డిటి భాస్కరరావు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనుబాబు టిడిపి ప్రతినిధులు కోరాడ రాజబాబు, డిఎన్ రాజు, వైసిపి నేతలు ముత్తంశెట్టి మహేష్, ఎం లక్ష్మణరావు, కాంగ్రెస్ నేత కరిరి జగన్నాధం, జనసేన నేత ఇఎన్ఎస్. చంద్రరావు పాల్గొన్నారు.

అన్నసమారాధన

ప్రజాశక్తి- సీతమ్మధార : కార్తీకమాసం చివరిరోజైన మంగళవారం 26వ వార్డు శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయం వద్ద మహా అన్నసమారాధన నిర్వహించారు. నాలుగు వేల పైచిలుకు భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ బొడ్డేటి కిరణ్ కుమార్, ముక్క కిషోర్ కుమార్, పోతు సత్యనారాయణ, కాళ్ల సూర్యప్రకాష్, బొడ్డేటి రవి, ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు .

మహిళా సంఘం కృషితో జనతా కాలనీ అభివృద్ధి

ప్రజాశక్తి -గోపాలపట్నం : జనతా కాలనీ అభివృద్ధిలో మహిళా సేవా సంఘం కృషి ఎనలేనిదనిరాష్ట్ర యువశక్తి అవార్డు గ్రహీత, జనతా మహిళా సేవా సంఘం గౌరవాధ్యక్షులు నందవరపు సోములు అన్నారు.మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరని మహిళా సేవా సంఘం నిరూపించిందని కొనియాడారు. మంగళవారం 92వ వార్డు, జనతా కాలనీలో జనతా మహిళా సేవా సంఘం 20వ వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. సంఘం అధ్యక్షురాలు ఎం.విమల మాట్లాడుతూ ఇరవై ఏళ్ల క్రితం నందవరపు సోములు ప్రారంభించిన ఈ సంఘం జనతా కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేసిందన్నారు. సోములు సహాయ సహకారాలు మరువలేని వన్నారు. కాలనీలో ప్రభుత్వ భూములు,రహదారులు, కమ్యూనిటీ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా సంఘం కృషి చేసిందన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నందవరపు సోములు

సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి కె. శ్రీదేవి మాట్లాడుతూ జనతా కాలనీ నుంచి నందమూరి నగర్ కనెక్టివిటీ రోడ్డు అభివృద్ధి పరచాలని, మహిళా సామాజిక భవనం నిర్మాణానికి ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపాలని కోరారు. సమావేశంలో బలివాడ రమాకుమారి, బొజ్జ వెంకటలక్ష్మి భారతి, దాసరి శివలక్ష్మి జ్యోతిప్రద, సత్యవతి, అరుణకుమారి పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన కళా ఉత్సవ్

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ డైట్‌లో కళా ఉత్సవ్ వైభవంగా ముగిసింది. విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాలకు చెందిన 10 ప్రభుత్వ పాఠశాలల నుంచి 48 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉత్సవ్‌లో పాల్గొన్నారు. శాస్త్రీయ సంగీతం, జానపద గాత్రం, ఏకపాత్రాభినయాలు, సంప్రదాయ బొమ్మల తయారీ మొదలగు అంశాల్లో పోటీలు నిర్వహించారు. నదుపూరు, జెడ్‌పి హైస్కూల్, జివిఎంసి, భీమిలి ఒకటో జోన్ హైస్కూల్, నక్కపల్లి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. వీరికి డైట్ వైస్ ప్రిన్సిపల్ జి రవి బహుమతులు అందజేశారు. వీరంతా ఈ నెల 14,15 తేదీల్లో విజయవాడలో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. న్యాయ నిర్ణేతలుగా అధ్యాపకులు డిఎన్ మూర్తి, రత్నం వ్యవహరించారు

ప్రశంసాపత్రాలతో ప్రథమబహుమతి పొందిన విద్యార్థులు

'బాలినేని'ని బర్తరఫ్ చేయాలి

ప్రజాశక్తి- సీతమ్మధార : తాను మంత్రిగా ఉన్నప్పుడు లంచాలు తీసుకున్నట్లు అంగీకరించిన మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని ఎమ్మెల్యే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోకవడంతోపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ డిమాండ్ చేశారు. పౌరగ్రంథాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ, వియ్యంకుడు భాస్కరరెడ్డి అక్రమాలను బాలినేని వ్యాఖ్యలతో సమర్థించినట్టయ్యిందని, అలాగే బాలినేనికి వరుసకు అల్లుడైన సిఎం జగన్‌కు ఇందులో పాత్ర ఉందని విశ్వసిస్తున్నట్లు వెల్లడించారు. అక్రమాలకు పాల్పడినట్లు బాలినేని స్వయంగా ప్రకటించినా, చర్యల్లో జాప్యానికి కారణమేంటని ప్రశ్నించారు.

జ్యూట్ కార్మికుల బకాయి చెల్లించాలి

ప్రజాశక్తి -తగరపువలస : చిట్టివలస జ్యూట్ మిల్లు కార్మికుల పిఎఫ్, బకాయిలు చెల్లించాలని పలు కార్మిక సంఘాల ప్రతినిధులు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు, మంగళవారం స్థానిక కాకాన కార్యాలయంలో నిర్వహించిన సమావేశం చిట్టివలస లేబర్ యూనియన్ (ఎఐటియుసి), జ్యూట్ వర్కర్స్ యూనియన్ (టిఎన్‌టియుసి)ప్రతినిధులు జెవి .కైలాష్ రెడ్డి, దల్లి అప్పలరెడ్డి, కె ఈశ్వరరావు, అప్పలరెడ్డి.ఎస్ అచ్చారావు, ఎంవి గురుమూర్తి పాల్గొన్నారు. బకాయి చెల్లింపులో జాప్యమైతే ఆందోళన తప్పదని హెచ్చరించారు

14న ధర్మకర్తల మండలి సమావేశం

ప్రజాశక్తి-సింహాచలం: ఈనెల 14న ఉదయం పదిన్నర గంటలకు సింహాచల దేవస్థానం ధర్మకర్తల మండలి సమావేశం కృష్ణాపురం కొత్త గోశాలలో జరుగుతుందని దేవస్థానం ఇఒ ఒక ప్రకటనలో తెలిపారు.

17 నుంచి ధనుర్మాసోత్సవాలు

ప్రజాశక్తి-సింహాచలం: సింహాచల దేవస్థానంలో ఈనెల 17 తెల్లవారుజామున నెల గంటతో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమవుతాయని దేవస్థానం ఇఒ తెలిపారు. 13నుంచి 22 వరకు పగలుబోతు ఉత్సవాలు, 23 నుంచి జనవరి రెండో తేదీ వరకు రాపత్తు ఉత్సవాలు, జనవరి 11 నుంచి 15 వరకు స్వామి దారోత్సవాల జరుగుతాయన్నారు. ఉత్సవాల సందర్భంగా స్వామి దర్శనం రాత్రి 7 గంటల వరకు ఉంటుందని, నిత్య కల్యాణం, ఆర్జిత సేవలు రద్దు చేసినట్లు వెల్లడించారు.

బాలింతల సంరక్షణ ఆశాల బాధ్యత

ప్రజాశక్తి -ఆనందపురం : బాలింతల సంరక్షణలో ఆశాలదే కీలక పాత్ర అని స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ గంగునాయుడు అన్నారు. మంగళవారం ఆశాడే సందర్భంగా మాట్లాడుతూ, ప్రసవానంతరం బాలింతల సంరక్షణపై ఆశాలు దృష్టి పెట్టాలని, నవజాత శిశు సంరక్షణ, తల్లి పాలు ప్రాముఖ్యత వివరించాలన్నారు. గర్భిణులు, బాలింతలు, శిశువులకు అందిస్తున్న సేవలను ఎప్పటికప్పుడు యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. సమావేశంలో డాక్టర్ షహనాజ్ సాదియ, సిహెచ్‌ఒ సాంబమూర్తి, పిహెచ్‌ఎన్ కృష్ణవేణి, ఆరోగ్య పర్యవేక్షకులు పార్వతమ్మ, పాల్గొన్నారు

ఇంజినీరింగ్ గ్రాఫిక్స్‌పై వర్క్‌షాప్

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీరింగ్ గ్రాఫిక్స్‌పై వర్క్ షాప్ మంగళవారం ప్రారంభమైంది. ఎయు పూర్వ ఆచార్యులు డాక్టర్ బివిఆర్ గుప్త పాల్గొని గ్రాఫిక్స్ ప్రాధాన్యతను వివరించారు. ఇంజినీరింగ్ చదివే ప్రతి విద్యార్థి ఇంజినీరింగ్ డ్రాయింగ్ నేర్చుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి మురళీకృష్ణ మాట్లాడుతూ సాంకేతిక సమాచారాన్ని తెలిపేందుకు ఇంజినీరింగ్ డ్రాయింగ్‌లు దోహదపడతాయన్నారు. ఈ నెల 16 వరకు జరుగనున్న వర్క్‌షాప్‌లో వివిధ కళాశాలల నుంచి 300 మంది విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎ చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపల్ ఎ అర్జున్, ప్రోగ్రాం కన్వీనర్ లక్ష్మి త్రామిక, కో కన్వీనర్ పట్నాయక్, కో ఆర్డినేటర్ జి.రాము పాల్గొన్నారు

మాట్లాడుతున్న ప్రొఫెసర్ గుప్త

ఘనంగా ఐక్య క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి -ఆనందపురం: ఫాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో వేములవలస కూడలిలో ఐక్య క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. గెయిల్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ ఎల్. సంజీవ రావు, గరికముక్కల పాల్ విక్టర్, కిరణ్ అబిదాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఫెలోషిప్ అధ్యక్ష కార్యదర్శులు పాస్టర్ ప్రభుదాస్, ఆనందరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సర్పంచ్ కొండమ్మ, చెన్నారావు, అడ్వకేట్.కెఎన్ఎం. సుధాకర్, ప్రశాంత్ కుమార్, కె.పద్మకుమార్, ఎస్‌విడిపిడి. ప్రభాకర్, ముదపాక అబ్రహం, శాంతిరాజు, హనోక్, మాజీ కోఆప్షన్ సభ్యులు జంగం జోషి. కమిటీ సభ్యులు.బాద్షా డేవిడ్, ప్రవీణ్, కలాం ఫౌండేషన్ అధ్యక్షులు ఎం. తిరుపతిరావు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న గెయిల్ జిఎం, ప్రముఖులు

వృత్తి పన్ను రద్దు చేయాలని వినతి

మేయర్‌కు వినతిపత్రం ఇస్తున్న గంగారావు, సిఐటియు నేతలు

ప్రజాశక్తి-ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు కార్మికులకు వృత్తి పన్ను వసూలు చేయడాన్ని ఆపాలని 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు లేబర్ యూనియన్, సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు. జె శ్రీనివాసరావు, నమ్మి రమణ కోరారు. మంగళవారం జివిఎంసి కార్యాలయంలో నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, కమిషనర్ సాయికాంత్ వర్మలకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా గంగారావు మాట్లాడుతూ గత కౌన్సిల్ సమావేశంలో కాంట్రాక్టు కార్మికులకు వృత్తి పన్ను రద్దుపై ప్రస్తావించానన్నారు. అయినా స్టీల్‌ప్లాంట్‌లో కొంతమంది కాంట్రాక్టర్లు నేటికీ వృత్తి పన్నును వేతనాల నుంచి కట్ చేస్తున్నారని వివరించారు. దీనిపై కమిషనర్ స్పందించి తక్షణమే చర్యలు చేపడతామన్నారు.

చదువుతోపాటు సంస్కారం అవసరం

- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

వార్షికోత్సవాల ప్రారంభోత్సవంలో వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి -గాజువాక : విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం అవసరమనిమాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు అన్నారు. మంగళవారం శ్రీనగర్‌లోని 'ఆపిల్ ఐ' ఇంగ్లీష్ మీడియం పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవంలో మాట్లాడుతూ, విద్యార్థులు చదువులో బాగా రాణించి, ఉన్నతస్థానాలకు చేరాలంటే క్రమశిక్షణ, సమయపాలన ముఖ్యమన్నారు. కష్టపడి పనిచేస్తే నష్టపోయేది లేదన్నారు. మాతృభాషను ప్రేమించాలని, సమాజ సేవ చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ బలరామకృష్ణ, రెయిన్‌బో హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ రమేష్, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

లేగ దూడల ప్రదర్శన

ప్రదర్శన ప్రారంభిస్తున్న వెంకటప్పడు

ప్రజాశక్తి - భీమునిపట్నం : మండలంలోని సింగనబంద పంచాయతీ కృష్ణంరాజుపేటలో మంగళవారం నిర్వహించిన ఆరోగ్యవంతమైన లేగ దూడల ప్రదర్శనను జెడ్‌పిటిసి, డిఎల్‌డిఎ చైర్మన్ గాడు వెంకటప్పడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, లేగ దూడలను శాస్త్రీయ పద్ధతిలో పెంచాలని పాడి రైతులకు సూచించారు. పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ డి రామకృష్ణ మాట్లాడుతూ, లేగదూడల పోషణ, వ్యాక్సినేషన్‌పై వివరించారు. ఎపిఎల్‌డిఎ, ఇఒ డాక్టర్ రామ్మోహనరావు, సహాయ సంచాలకులు డాక్టర్ బి వెంకటరమణ, దాకమర్రి, రెడ్డిపల్లి పశు వైద్యాధికారులు క్రాంతికిరణ్, ఆర్ శ్రీనివాసు, సింగనబంద సర్పంచ్ గాడు వెంకటనారాయణ, పలు గ్రామాల ఎ హెచ్‌ఎలు పాల్గొన్నారు. ప్రదర్శనకు 56దూడలను తీసుకురాగా, ఆరోగ్యవంతమైన దూడల పాడిరైతులకు బహుమతులు అందజేశారు.

సమస్యలను పరిష్కరించాలని

రైల్వే వ్యాగన్ వర్క్‌షాప్ కార్మికుల ధర్నా

ధర్నాలో మాట్లాడుతున్న నరసింహులు

ప్రజాశక్తి -గాజువాక : అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రైల్వే వ్యాగన్ రిపేర్ వర్క్‌షాప్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యాన మంగళవారం వడ్లపూడిలోని రైల్వే వ్యాగన్ డిపో వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈస్ట్‌కోస్ట్ రైల్వేకాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వివిఎల్. నరసింహులు మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించాలని ప్రశ్నించిన ఏడుగురు కార్మికులను తొలగించడం దుర్మార్గమన్నారు. రైల్వే అధికారులు స్పందించి వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

సిఐటియు జిల్లా కమిటీ నాయకులు ఎం జగ్గునాయుడు మాట్లాడుతూ, వడ్లపూడి రైల్వే వ్యాగన్ వర్కర్స్ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదన్నారు. కనీస వేతనాలు అమలు, పనిప్రదేశంలో భద్రత, పనిని బట్టి హోదాలను అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. సమస్యలపై స్పందించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు విశాఖ జిల్లా కమిటీ అధ్యక్షులు కెఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మిక సమస్యలపై ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోకపోవడం దుర్మార్గమని, జిఒ ప్రకారం వేతనాలు చెల్లించాలని, కాంట్రాక్టర్ల వ్యవస్థను రద్దు చేయాలన్నారు.

రైల్వే వ్యాగన్ రిపేర్ వర్క్‌షాప్ కార్మికుల యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.రాంబాబు మాట్లాడుతూ రైల్వే అండర్ టేకింగ్‌లో ఉన్న వర్క్‌షాప్ కార్మికులకు నిబంధనల మేరకు కనీస వేతనాలు చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు. వేగన్ వర్క్‌షాప్‌లో స్థానికులకు ఉపాధి కల్పించాలని, అందరికీ ఒకేలా వేతనాలు చెల్లించడంతోపాటు పేస్లిప్పులు ఇవ్వాలని, ఇఎస్‌ఐ, పిఎఫ్, ఇతర సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు, హక్కులపై ప్రశ్నించే కార్మికులపై వేధింపులు ఆపాలని తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నాలో యూనియన్ నాయకులు ఎ.అవతారం, రాజు, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

21నుంచి పశ్చిమ క్రికెట్ లీగ్ టోర్నీ

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఆనందకుమార్

ప్రజాశక్తి -కరాస: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పశ్చిమ నియోజకవర్గ యువత కోరిక మేరకు ఈనెల 21 నుంచి క్రికెట్ టోర్నీ నిర్వహించనున్నట్లు వైసిపి పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ తెలిపారు. మంగళవారం మర్రిపాలెం వుడా లేఅవుట్‌లోని పార్టీ కార్యాలయంలో క్రికెట్ లీగ్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, ఈనెల 21నుంచి వచ్చేనెల 7వరకు జింక్ గ్రౌండ్, షిప్‌యార్డ్ గ్రౌండ్, చంద్రనగర్ గ్రౌండ్స్‌లో టెన్నిస్‌బాల్‌తో అన్ని మ్యాచ్‌లు జరుగుతాయన్నారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 16ఏళ్ల పైబడిన యువకుల మాత్రమే పాల్గొనేందుకు అర్హులని, ఒక్కో వార్డు నుంచి నాలుగు జట్లు టోర్నీలో పాల్గొనవచ్చన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు సంబంధిత వార్డు కార్పొరేటర్, లేదా ఇన్‌ఛార్జిలను సంప్రదించాలన్నారు. అలాగే కొత్త నక్కవానిపాలెంలోని పార్టీ కార్యాలయంలో ఈనెల 16లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. మరింత సమాచారం కొరకు 90008 18467, 90009 38467 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఎపి ప్రభుత్వ సలహాదారు శ్రీధర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, కార్పొరేటర్లు గుండపు నాగేశ్వరరావు, బల్ల లక్ష్మణరావు, ముర్రు వాణినానాజీ , మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

జిఒ 512 రద్దుకు ఉద్యమం

- లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి

ప్రజాశక్తి -సీతమ్మధార : సన్న, చిన్నకారు, దళిత, బలహీన వర్గాల రైతులకు నష్టపరిచే ఆంధ్రప్రదేశ్ భూహక్కు చట్టం జిఒ 512 రద్దు కోసం లోక్‌సత్తా రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి ప్రకటించారు మంగళవారం రామా థియేటర్ దరి శ్రీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రైతుల హక్కులను కాలరాస్తూ, రెవెన్యూ కబంధ హస్తాల్లో వారి జీవితాలను పెట్టి నాశనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తోందన్నారు. చాలా ప్రమాదకరమైన ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని ఈ ఏడాది అక్టోబర్31న రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిందని, ఈ చట్టం ప్రకారం ఇద్దరు రైతుల కు స్థిరాస్తి విషయంలో రైతుల భూతగాదాల విషయంలో సివిల్ కోర్టులకు వెళ్లకుండా అధికారపార్టీ కనుసన్నల్లో పనిచేసే ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ ట్రిబ్యునల్‌కు వెళ్లే పరిస్థితి కల్పించిందని, దీని ద్వారా న్యాయం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. రాష్ట్రంలో 503 కోర్టులుండగా వివాదాల పరిష్కారంలో జాప్యం జరుగుతుంటే, 26 ట్రిబ్యునల్స్‌లో ఎలా న్యాయం జరుగుతుందని ప్రశ్నించారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రతినిధి ఎమ్.ఎస్.ఎన్.మూర్తి,నగర పార్టీ నాయకులు వడ్డే హరిగణేష్,మద్రాపు సుధీర్,మహిళా సత్తా నాయకులు రాజశ్రీ,భాస్కర్ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమంపై సమీక్ష

ప్రజాశక్తి- సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి, సంక్షేమం, సమస్యలు, ఇతర అంశాలపై వార్డు కార్పొరేటర్లు, అధ్యక్షులు, ఇతర ముఖ్య నేతలతో పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వైసిపిసమన్వయకర్త, రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కెకె రాజు మంగళవారం సమీక్షించారు. సమావేశంలో ఎపికి జగన్ ఎందుకు కావాలంటే, ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలతోపాటు, రోడ్డు విస్తరణ, కమ్యూనిటీ భవనాలు, కొండవాలులో రక్షణగోడలు, మెట్లు, డ్రైనేజీలనిర్మాణం వంటి అభివృద్ధి పనులపై చర్చించారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావు, స్టాండింగ్ కమిటీ సభ్యులు చల్లా రజని, కంటిపాము కామేశ్వరి, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్ రాజు, సాడి పద్మారెడ్డి, సారిపిల్లి గోవింద్, ఆళ్ల లీలావతి శ్రీనివాసరావు, పి.ఉషశ్రీ, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, కెవిఎన్ శశికళ, గోవింద్, సానబోయిన సురేష్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్

ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో వైసిపి సమన్వయకర్త కెకె.రాజు ఆధ్వర్యంలో గ్రీవెన్స్ నిర్వహించారు. నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి అర్జీలను స్వీకరించారు. వాటి పరిష్కారానికి కెకె.రాజు భరోసానిచ్చారు.

దేదీప్యమానంగా దీపోత్సవం

మిరిమిట్లు గొలిపేలా వెలిగిపోయిన అనంత పద్మనాభుడు

వేలాదిగా తరలివచ్చి దర్శించుకున్న భక్తులు..

అధికారుల పటిష్ట ఏర్పాట్లతో వేడుక విజయవంతం

ప్రజాశక్తి - పద్మనాభం : మండలకేంద్రంలోని అనంత పద్మనాభస్వామి అఖండ కోటి దీపోత్సవం మంగళవారం దేదీప్యమానంగా జరిగింది. మిరిమెట్లు గొలిపే దీపాల వెలుగులో అనంత పద్మనాభుడు, కుంతీమాధవ స్వామి ఆలయాలతోపాటు పద్మనాభుని కొండ వెలిగిపోయింది. ఏటా కార్తీక అమావాస్య రోజున ఆనవాయితీగా నిర్వహించే అనంత పద్మనాభుని దీపోత్సవంలో భాగంగా మంగళవారం ఉదయం నుంచే ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. ఆలయ ప్రధానార్చకులు సీతారామాంజనేయులు బృందం ఆధ్వర్యంలో అధికసంఖ్యలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంతీమాధవస్వామి ఆలయంలో కొలువుదీరిన శ్రీదేవిభూదేవికి సమేతుడైన అనంత పద్మనాభస్వామి ఉత్సవ విగ్రహలను మేళతాళ ధ్వనులు, డిడతలు, తప్పెటగుళ్ళు, వేదమంత్రోచ్చారణ మధ్య పల్లకీలో ఊరేగించి, కొండ తొలిపావంచా వద్ద ప్రతిష్టించారు. సాయంత్రం ఐదున్నర గంటలకు జేగంట మోగిన వెంటనే అప్పటికే ఆలయ కమిటీ, దేవాదాయశాఖ ఆధ్వర్యంలో భక్తులు అన్ని మెట్లపై ఏర్పాటు చేసిన దీపాలను ఒకేసారి వెలిగించడం ద్వారా అనంతపద్మనాభుని దీపోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. దీపాల వెలుగులో ఆలయాలు, పరిసరాలతోపాటు కొండప్రాంత మంతా దేదీప్యమానంగా వెలుగొం దింది. కాగా అనంత పద్మనాభుని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్.సుజాత, ఎంపిపి కె రాంబాబు, జెడ్‌పిటిసి సుంకర గిరిబాబు, వైసిపి మండల అధ్యక్షుడు కె లక్ష్మణరావు, సర్పంచ్ తాలాడ పాప, ఎంపిటిసి కె లక్ష్మి దర్శించుకున్నారు.

దీపపు కాంతుల వెలుగులో అనంత పద్మనాభుని కొండ

పటిష్ట ఏర్పాట్లు చేసిన అధికారులు

అనంతపద్మనాభుని దీపోత్సవానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఒ నానాజీబాబు ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.ఘాట్‌రోడ్డును చదును చేసి భక్తుల రాకపోకలకు వీలుగా చర్యలు చేపట్టారు. కొండపైకి వాహనాలను నిషేధించారు. ట్రాఫిక్ ఎస్ఐ అప్పలరాజు ఆధ్వర్యంలో పార్కింగ్, వాహన రాకపోకలను నియంత్రించే చర్యలు చేపట్టారు. బస్సులు, ఇతర వాహనాల రాకపోకలను మళ్లించడం ద్వారా భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు.కొండ నుంచి పద్మనాభం జంక్షన్ వరకు అటు గోస్తనీ వంతెన వరకు రోడ్డుకు ఇరువైపులా దీపాలను ఏర్పాటు చేయడంతో భక్తులకు ఇబ్బందులు లేకుండా పోయింది. కొండపై ఏర్పాటు చేసిన బారికేడ్ల ద్వారా క్రమబద్ధంగా పద్మనాభుని దర్శన ఏర్పాట్లు చేశారు. తాగునీటి సౌకర్యం కల్పించి, వైద్యశిబిరాలను ఏర్పాటు చేశారు. అధికారుల పకడ్బందీ ఏర్పాట్లతో అనంతపద్మనాభుని దీపోత్సవం ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది.

శివన్నారాయణ కొండపై దీపోత్సవం

మండలంలోని అనంతవరం గ్రామంలో శివన్నారాయణ కొండపై గొర్రెపాటి పెద్దనాయుడు దంపతులు, భక్తులు సహకారంతో దీపోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కార్తీక అమావాస్యను పురస్కరించుకుని ఏటా ఆనవాయితీగా వేడుక నిర్వహిస్తున్నారు. కొండపైకి ఉన్న మెట్లకు ఇరువైపులా భక్తులు వెలిగించిన దీపాల వెలుగులో శివన్నారాయణ కొండ కాంతులీనింది. ఈ సందర్భంగా అనంతవరం నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న కొండ వరకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సౌకర్యం కల్పించారు. పెంట పేకేరు, అనంతవరం, కొవ్వాడ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

తుపాన్ బాధిత మత్స్యకారులను ఆదుకోవాలి

కలెక్టర్‌కు సిపిఎం జిల్లా కార్యదర్శి లేఖ

ప్రజాశక్తి-అనకాపల్లి

మిచౌంగ్ తుఫాను కారణంగా బోట్లు, వలలు, ఇంజనులు కోల్పోయిన మత్స్యకారులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరుతూ మంగళవారం జిల్లా కలెక్టర్‌కు సిపిఎం జిల్లా కార్యదర్శి కె లోకనాథం లేఖ రాశారు. ఈ మేరకు లేఖను పత్రికలకు విడుదల చేశారు. ఆ వివరాలు... మిచౌంగ్ తుఫాన్ కారణంగా ఎస్.రాయవరం మండలం బంగారమ్మపాలెం వద్ద వరహానది తీవ్ర ఉధృతిగా వరదనీరు ప్రవహించింది. ఆ గ్రామానికి అతిదగ్గరలో వున్న వరహానది ఒడ్డున మత్స్యకారులు బోట్లును నిలుపుదల చేసుకుంటున్నారు. ఈ తుఫాన్ కారణంగా వరద ఉధృతికి ఒడ్డున వున్న తాడిచెట్లు బోట్లుపై పడడంతో మైలపల్లి దేముడుకు చెందిన ఒక బోటు సముద్రంలోకి కొట్టుకుపోయి గల్లంతైంది. ముడి జగ్గకు చెందిన బోటుపై తాడిచెట్టు పడడంతో బోటు మరమ్మతులకు గురై బోటులో వున్న ఇంజన్ నదిలో కొట్టుకుపోయింది. మల్లె కాశీకి చెందిన బోటుపై తాడిచెట్టు పడడంతో బోటు వెనక్కి తిరగబడడంతో వలలు, ఇంజన్ కొట్టుకుపోయాయి. వాసుపల్లి పోలయ్యకు చెందిన బోటులో ఇంజన్ కూడా వరద ఉధృతిలో కొట్టుకుపోయింది. దీనితో ఈ నాలుగు కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయి. వేటకు కూడా వెళ్ళలేని స్థితి నేడు నెలకొంది. ఒక్కో ఇంజన్ ఖరీదు సుమారుగా రూ.70వేలు, వల ఖరీదు రూ.70వేలు, గల్లంతైన బోటు విలువ సుమారు 5లక్షలు వుంటుందని ఈ ప్రాంతాన్ని పర్యటించినప్పుడు మత్స్యకారులు తమతో చెప్పినట్లు లోకనాథం వెల్లడించారు. బోట్లును అప్పులు తీసుకొని కొన్నామని, నేటికి అప్పులు కడుతున్నామని కన్నీరు పెట్టుకున్నట్లు చెప్పారు. ఈ బోట్లుకు నష్టం జరగడంతో అప్పులు తీర్చలేని స్థితి వుందని వాపోయారు. వారికి ఆ బోట్లు తప్ప వేరొక ఆధారంలేదు. చేపల వేట ఆధారంగానే వారు కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఈ తుఫాన్ ముంపుతో బోట్లు, వలలు, ఇంజిన్లు కోల్పోవడంతో దిక్కుతోచని స్థితిలో వారున్నారు. వెంటనే జోక్యం చేసుకొని మత్స్యకారులను ఆదుకోవాలని లోకనాథం కోరారు.

విరాళం అందజేస్తున్న ఎంవిఆర్

గౌరీ పరమేశ్వరుల ఉత్సవానికి రూ.1.50 లక్షల విరాళం

ప్రజాశక్తి -అనకాపల్లి : పట్టణంలోని కుంచావారి గౌరీ పరమేశ్వరుల మహోత్సవానికి ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) రూ.1,50,000 విరాళాన్ని తన కార్యాలయంలో ఉత్సవ కమిటీకి మంగళవారం అందజేశారు. ఈ నెలలో నిర్వహించబోవు స్వామివారి అనుపు మహోత్సవం సందర్భంగా కమిటీ సభ్యులు నరసింగరావుపేటలోని ఎంవిఆర్ ప్రధాన కార్యాలయానికి మంగళవారం వచ్చి ఆహ్వానం పత్రికను ఎంవిఆర్‌కు అందించారు. ఈ మేరకు రూ.1,50,000 చెక్కును కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 200 సంవత్సరాల చరిత్ర కలిగిన కుంచా వారి గౌరీ పరమేశ్వరుల ఉత్సవం అంటే తనకెంతో ఇష్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిఆర్ యువసేన, ఎంవిఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, గౌరీ పరమేశ్వరుల ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకులకు విరాళం

చోడవరం, దేవరాపల్లి ప్రాంతాల్లో క్రిస్మస్ వేడుకులు ఎంవిఆర్ రూ.30వేలు విరాళం అందజేశారు. మంగళవారం పట్టణంలోని నర్సింగరావుపేటలోని ఆయన ప్రధాన కార్యాలయంలో చర్చ్ సోదరులతో ఈనెలలో జరగబోవు క్రిస్మస్ వేడుకల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తన వంతు సహాయంగా చెరో 15 వేల రూపాయలను ఆ క్రైస్తవ సోదరులకు విరాళంగా ఎంవిఆర్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వంలోని మానవాళికి క్రీస్తు సందేశం శాంతి మార్గాన్ని చూపిస్తుందని చెప్పారు.

యువగళం పాదయాత్ర ఇలా..

ప్రజాశక్తి-అనకాపల్లి : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు సంబంధించి రూట్ మ్యాప్‌ను ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బుద్ద నాగజగదీశ్వరరావు మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం... 13వ తేదీన నక్కపల్లి నుండి బయలుదేరి తిమ్మాపురం, అడ్డురోడ్డు, గోకులపాడు పెనుగోలు, యలమంచిలి మండలంలోని పులపర్తి, లక్కవరం, మూలకాలపల్లి, పురుషోత్తపురము, పోతిరెడ్డి పాలెం, రేగుపాలెం జంక్షన్ మీదుగా లైన్ కొత్తూరు చేరుకొని అక్కడ రాత్రి బస. 14న ఉదయం లైన్ కొత్తూరు నుండి సోమన్నపాలెం, ఎర్రవరం, వై జంక్షన్ యలమంచిలి మునిసిపాలిటీ పరిధిలో జరుగుతుంది. మధ్యాహ్నం భోజనం తరువాత కొత్తపాలెం జంక్షన్, కొట్లుపాలెం జంక్షన్, నారాయణపురం, మామిడివాడ రాంబిల్లి మండలం కొత్తూరు జంక్షన్, పంచదార్ల చేరుకొని అక్కడ రాత్రి బస. 15న గొర్లి ధర్మవరం, అచ్యుతాపురం మండలం పూడి, వెదురువాడ, భోజనం విరామం అనంతరం అచ్యుతాపురం, మోసయ్యపేట చౌడపల్లి, కొండకర్ల, హరిపాలెం, కాజీ పాలెం, తిమ్మరాజుపేట చేరుకొని అక్కడ డావీన్సీ స్కూలులో రాత్రి బస. 16న మునగపాక, అరుంగపాలెం, గంగాదేవిపేట, మూలపేట, ఒంపోలు, నాగులపల్లి, అనకాపల్లి బైపాస్ జంక్షన్‌లో భోజన విరామం. అక్కడ ముఖాముఖి కార్యక్రమం ఉంటుంది. అనంతరం నెహ్రూ చౌక్ జంక్షన్ మీదగా వేల్పుల వీధి, మెయిన్ రోడ్డు చిన నాలుగు రోడ్ల జంక్షన్, రింగ్ రోడ్డు, పరమేశ్వరి పార్క్ జంక్షన్, సతకంపట్టు, సంతబయల నూకాలమ్మ ఆర్చ్ మీదుగా స్మార్ట్ సిటీకి చేరుకుంటారని నాగ జగదీష్ తెలిపారు.

మాట్లాడుతున్న నాగజగదీష్

యువగళం పాదయాత్రకు తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి-దేవరాపల్లి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర జిల్లాలో జరుగుతున్న నేపథ్యంలో ఆ పార్టీ నాయకులు అందులో పాల్గొనేందుకు మంగళవారం వెళ్లారు. టిడిపి మండల అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం పాయకరావుపేటకు తరలి వెళ్లారు. ఈ పాదయాత్రలో పాల్గొని పార్టీకి మరింత నూతన ఉత్తేజం వచ్చిందని వారంతా కేరింతలు కొట్టారు.

కార్యక్రమంలో పాల్గొన్న జాహ్నవి

రెడ్ క్రాస్ సేవలు మరింత విస్తృతం

జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి

ప్రజాశక్తి-అనకాపల్లి : రెడ్ క్రాస్ సేవలను జిల్లా వ్యాప్తంగా మరింత విస్తృతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా జూనియర్ యూత్ రెడ్ క్రాస్ చైర్మన్‌గా ఆమె మాట్లాడుతూ జూనియర్, యూత్ రెడ్ క్రాస్ కళాశాలల్లో పాఠశాలల్లో టీంలను ఏర్పాటు చేసి లెక్చరర్లు, టీచర్లను కౌన్సిలర్లుగా నియమించాలని చెప్పారు. ఈ విషయమై డీఈవో, ఆర్ఐఓ, డివిఈవోలకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్‌లో నిల్వ చేయడం ద్వారా రక్త సేకరణ కార్యక్రమాలు విస్తృతం చేయాలని డిఎంహెచ్వో డాక్టర్ హేమంత్‌ను ఆదేశించారు. బ్లడ్ బ్యాంక్ ను విస్తతపరచడం, వారి సేవల పై అందరికీ అవగాహన కల్పించాలన్నారు. అనంతరం అనకాపల్లి రెడ్ క్రాస్ జిల్లా శాఖ ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాలను చైర్మన్ డాక్టర్ రామ్మూర్తి వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ.హేమంత్ జీవితకాల సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ సమావేశంలో శాఖ ఏడి రామజ్యోతి, రెడ్ క్రాస్ సొసైటీ అనకాపల్లి చైర్మన్ డాక్టర్ జి.రామ్మూర్తి, జిల్లా కోఆర్డినేటర్ ఎం. కోటేశ్వరరావు, రాష్ట్ర మానిటరింగ్ కమిటీ మెంబర్ ఎస్.వీరన్, వైస్ చైర్మన్ ఎస్.హిమజ, లైఫ్ మెంబర్ డాక్టర్ టి.దేవరాజు, ఏఎంఏఎల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిఎన్ మహేశ్వరరావు, ప్రభుత్వ పాలిటెక్నిక్ లెక్చరర్ వై. శ్రీనివాసరావు ఆర్.లసతీష్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, డిగ్రీ, ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వార్షిక పత్రికలు విద్యార్థుల ప్రతిభకు పట్టం

ప్రజాశక్తి -అనకాపల్లి : ఆయా కళాశాలలో చదువుకునే విద్యార్థుల ప్రతిభకు పట్టం కట్టేవే కళాశాల వార్షిక పత్రికలని మిజోరం గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు అన్నారు. స్థానిక డైట్ కళాశాల మ్యాగజైన్ "మెమోయిర్"ను విద్యావేత్తల సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షిక మ్యాగజైన్ విద్యార్థులు, అధ్యాపకుల విద్యా కార్యకలాపాలు, విజయాలను రికార్డ్ చేయడానికి సంస్థకు సహాయపడుతుందన్నారు. విద్యార్థుల కవితలు, పెయింటింగ్‌లు, కథలు రాయడం వంటి విద్యార్థుల ప్రతిభను రికార్డ్ చేయడానికి వార్షిక పత్రిక దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. వార్షిక మ్యాగజైన్‌లను విడుదల చేసే ఆచారాన్ని కొనసాగించినందుకు డైట్ యాజమాన్యాన్ని అభినందించారు. ఒక విద్యావేత్త, మిజోరాం గవర్నర్ చేతుల మీదుగా ఇన్‌స్టిట్యూట్ మ్యాగజైన్‌ను విడుదల చేయడం మా ఇన్‌స్టిట్యూట్‌కు గొప్ప గౌరవమని డైట్ ఛైర్మన్ దాడి రత్నాకర్ అన్నారు. డైట్ 17 సంవత్సరాల అద్భుతమైన ప్రయాణాన్ని ఇన్స్టిట్యూట్ మ్యాగజైన్ ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా చౌడేశ్వరి సాంబశివ శూలాల మహోత్సవం

ప్రజాశక్తి- అనకాపల్లి : స్థానిక చినరాజుపేట శ్రీచౌడేశ్వరి సాంబ శివాలయం వద్ద సాంబ శివ శూలాల మహోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. సుమారు 30 మంది శివ భక్తులు ఉపవాసములతో ఉండి శూలాలు ధరించి శివ తాండవ నృత్యాలు చేసిన దృశ్యాలు భక్తులను తన్మయత్వానికి గురి చేసాయి. కాంతారా నేల వేషాలు, కాళీ మాత వేష ధారణ నేల నృత్యాలు, పులి వేషాలు, సినీ డూప్ డ్యాన్స్, స్టేజి ప్రోగ్రామ్‌లతో ఈ కార్యక్రమము ఎంతో ఆహ్లాదకరంగా జరిగింది. కార్యక్రమంలో బల్లా నాగభూషణం, కమిటీ సభ్యులు బాసిన బాల గురాజీ, మావూరి అయ్యప్ప, వేమన సంతోష్, రెడ్డి వర ప్రసాద్, మానెం సతీశ్, మావూరి వెంకటేశ్, మావూరి సూర్య నారాయణ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి-అనకాపల్లి : రాష్ట్రంలో వైఎస్.జగన్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆంధ్రప్రదేశ్ ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, మండల పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు, వైసిపి మండల అధ్యక్షులు పెద్దిశెట్టి గోవింద అన్నారు. మండలంలోని సత్యనారాయణపురం గ్రామ సచివాలయం-2 దగ్గర వై ఏపీ నీడ్స్ జగన్ ప్రోగ్రాం మంగళవారం నిర్వహించారు. ముందుగా మా నమ్మకం నువ్వే జగనన్న బోర్డు ప్రారంభించారు. రామాలయం దగ్గర వైఎస్ఆర్సిపి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పలకా భాగ్యలక్ష్మి సత్తిబాబు, వైస్ ఎంపీపీ విల్లురి చంద్రశేఖర్, ఎంపీటీసీలు జోగా నాగమణి నాగేశ్వరరావు, కర్రిమజ్జి ఆలివేణి మల్లేశ్వరరావు, ఉప సర్పంచ్ భవాని అప్పలరాజు, నాయకులు మొలుగు నర్సింగరావు, పూడి అర్జున్, బోగేష్, కర్రిమజ్జి మహాలక్ష్మి నాయుడు, పల్లా ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న దిలీప్, సూరిబాబు

ఆశా వర్కర్ల 36 గంటల ధర్నాను జయప్రదం చేయండి

సిఐటియు జిల్లా కోశాధికారి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- కె.కోటపాడు : ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఈ నెల 14, 15 తేదీలలో కలెక్టరేట్ కార్యాలయాల వద్ద జరుగు 36 గంటల ధర్నాలో ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఏపి ఆశావర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన కె.కోటపాడులో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కనీస వేతనాలు చెల్లించాలని, పనిభారాన్ని తగ్గించాలని, ఆన్లైన్ లేదా రికార్డ్స్ వర్క్స్ ఏదైనా ఒకపని ఒక్కసారి మాత్రమే చేయించాలని, మొబైల్ వర్కర్స్ శిక్షణ ఇవ్వాలని, ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవ్స్, మెటర్నటీ లీవ్స్ అమలు చేయాలని, పిహెచ్సీకి పిలిపించిన ప్రతి సందర్భంలోనూ టిఎ, డిఎలు ఇవ్వాలని, రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లపై ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్.కుమారి, ఎస్.కన్నయ్యమ్మ, ఎం. లక్ష్మి పాల్గొన్నారు.

మునగపాక రూరల్ : ఈ నెల 14, 15 తేదీలలో కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపడుతున్నట్లుగా తెలియపరుస్తూ మండల ఆశా వర్కర్లు మంగళవారం స్థానిక పిహెచ్సి వైద్యురాలు నంది విమలగిరికి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఆశాలు మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా పేద ప్రజలకు సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు పని భారం పెరిగింది తప్ప వేతనాలు పెరగలేదన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించకుండానే తొలగించడం అన్యాయమన్నారు. 62 సంవత్సరాల రిటైర్మెంట్ జీవో వర్తింపచేయాలని కోరారు. కార్యక్రమంలో పార్వతి, కుమారి, కాండ్రేగుల మహాలక్ష్మి, దువ్వాడ లక్ష్మి పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

వైసిపి ప్రభుత్వంలోనే అభివృద్ధి, సంక్షేమం

సామాజిక సాధికార యాత్రలో రాష్ట్ర మంత్రులు

మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

ప్రజాశక్తి- వడ్డాది

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంలోనే అభివృద్ధి, సంక్షేమం రెండూ జరుగుతున్నాయని, ఇవి కొనసాగాలంటే మళ్లీ జగనే రావాలని రాష్ట్ర మంత్రులు రాష్ట్ర మంత్రులు ధర్మాన ప్రసాదరావు, పీడిక రాజన్న దొర, కారుమూరి నాగేశ్వరరావు, గుడివాడ అమర్నాథ్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అధ్యక్షతన మంగళవారం బుచ్చయ్యపేట మండలం వడ్డాదిలో వైసిపి సామాజిక సాధికార యాత్ర బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో రూ.2.37 లక్షల కోట్లు ప్రజలకు నేరుగా అందజేశామన్నారు. చోడవరం నియోజకవర్గంలో సుమారు రూ.1900 కోట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. విద్య వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చామన్నారు. 60 శాతం మందికి పైగా బడుగు, బలహీన, దళిత, గిరిజన, మైనార్టీ వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్, మాజీ సీఎం చంద్రబాబు, లోకేష్ ఇచ్చే బూటకపు హామీలను నమ్మవద్దన్నారు. తెలంగాణలో జనసేనకు డిపాజిట్లు రాలేదని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి మీ కుటుంబాలకు మేలు జరిగితేనే వైసిపికి ఓటు వేయాలని సూచించారు. టిడిపికి చెందిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే చోడవరం నియోజకవర్గంలోని బిఎన్ రోడ్డు అసంపూర్తిగా నిలిచిపోయిందని ఎమ్మెల్యే ధర్మశ్రీ అన్నారు. కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని మంత్రులకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఎంపీలు బివి సత్యవతి, నందిగాం సురేష్, జెడ్పీ చైర్పన్ సుభద్ర, వైసీపీ విశాఖ, అనకాపల్లి జిల్లాల అధ్యక్షులు కోలా గురువులు, బొడ్డేటి ప్రసాద్, పలువురు ప్రజా ప్రతినిధులు, వైసిపి నేతలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

సిపిఎం నేతల ముందస్తు అరెస్టు

దేవరాపల్లి : వైసిపి బస్సు యాత్ర సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్నతో పాటు మరికొంత మందిని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ వడ్డాదిలో జరుగు బస్సు యాత్ర సందర్భంగా తనతో పాటు కొంతమంది సిపిఎం నాయకులు ముందస్తుగా అరెస్టులు చేయడాన్ని తీవ్ర ఖండిస్తున్నామన్నారు. యాత్రల పేరుతో సిపిఎం ముందస్తు అరెస్టులు చేయడం తగదన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం చేయలేని సామాజిక సాధికారత యాత్రలు ఎందుకని ప్రశ్నించారు. ఈ పార్టీలు, ఈ నాయకులు రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు.

కోలాటం బృందానికి చీరలు పంపిణీ

ప్రజాశక్తి - పరవాడ : మండలంలోని పెదముషిడివాడ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ అలమండ నారాయణరావు పంచాయతీ పరిధిలోని పచ్చికొరువానిపాలెం గ్రామానికి చెందిన కోలాటం బృందానికి తన సొంత నిధులతో సమకూర్చిన 20 చీరలను మంగళవారం అందజేశారు. నారాయణరావు సేవలను పలువురు కొనియాడారు.

సచివాలయం మీద వైసిపి జెండా పెట్టడంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని ఎ.కొత్తపల్లి గ్రామ సచివాలయంపై వైసిపి జెండాను పెట్టడంపై జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఫిర్యాదు చేసినట్లు ఆ గ్రామానికి చెందిన కోరుకొండ పెంటారావు, పెద్దాడ ఎరుకునాయుడు మంగళవారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఇటీవలే ఏ.కొత్తపల్లిలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా వైసిపి జెండాను సచివాలయం ముందు ఎగురవేశారని, ఇది విరుద్ధమని భావించి వారు ఈ ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి వివరణ కోరగా, ఫిర్యాదు చేయడం వాస్తవమేనని, ఈ విషయమై ఆ పంచాయతీ కార్యదర్శిని ఆదేశించడం జరిగిందని, నివేదిక వచ్చిన అనంతరం తగు చర్యలు చేపడతామని ఎంపీడీవో తెలిపారు.

పంట కోత ప్రయోగాలు పరిశీలన

ప్రజాశక్తి-సబ్బవరం : పంట కోత ప్రయోగాలే పంట దిగుబడులు లెక్కింపునకు ప్రామాణికమని జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారి జి రామారావు అన్నారు. మండలంలోని అసకపల్లి గ్రామంలో మంగళవారం వరి పంట కోత ప్రయోగాలు, చేసిన విజ్ఞానాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బవరం మండలంలో వరి పంట కోత ప్రయోగాలు 42 లక్ష్యం కాగా ఇప్పటివరకు 18 ప్రయోగాలు పూర్తి చేయడమైనదని తెలిపారు. ఆర్‌బికెలో గ్రామస్థాయి వ్యవసాయ సహాయకులు చాలా జాగ్రత్తలు వహించి పంట కోత ప్రయోగాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడి చంద్రశేఖర్, ఉప గణాంక అధికారి రాజేశ్వరరావు, శ్రీనివాసరావు, ఎఎస్ఓ రమాదేవి, గ్రామ సహాయ సహాయకులు పోతల అలేఖ్య పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువు

ప్రజాశక్తి-అనకాపల్లి : మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే ఘటనల్లో దేశంలో వైసిపి ప్రభుత్వం మొదటి స్థానంలో నిలిచిందని తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు ఆడారి మంజు అన్నారు. అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో మంజు మాట్లాడుతూ విస్తీర్ణంలోనూ, జనాభాలోనూ మనకంటే పెద్దదైన మహారాష్ట్ర ఈ అంశంలో రెండో స్థానంలో ఉండగా ఏపీలో అక్కడి కంటే ఎక్కువగా నేరాలు చోటుచేసుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఐపీసీలోని సెక్షన్ 509 కిందకు వచ్చే ఈ తరహా నేరాలు గతేడాది దేశవ్యాప్తంగా 8,972 నమోదు కాగా, వాటిలో 3,145 (35.05 శాతం) ఏపీ లోనే ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందని మంజు పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో ఈ నేరాల రేటు 1.3 శాతం కాగా.. ఏపీలో ఏకంగా 11.9 శాతంగా ఉందని తెలిపారు. సమావేశంలో తెలుగు మహిళ నాయకులు సుంకర రమణమ్మ, వంజంగి కాంతమ్మ, పోతల రమణమ్మ, కాయల ప్రసన్నలక్ష్మి, బీశెట్టి హేమ, బొర్రా విజయరాణి తదితరులు పాల్గొన్నారు.

నేడు భోగలింగేశ్వరస్వామి ఆలయంలో అన్న సమారాధన

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి గవరపాలెం శ్రీ భోగలింగేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ ఆళ్ళ నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేతుల మీదుగా దీనిని ప్రారంభించనున్నట్లు చెప్పారు. భక్తులందరూ తరలివచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవం

ప్రజాశక్తి- అనకాపల్లి : స్థానిక గవరపాలెం సంతబయలవద్ద గల శ్రీపెదరామస్వామి వారి దేవాలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్, అచ్యుత దంపతుల సమక్షంలో వేదపండితుల ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం జరిగింది. ఇందులో భాగంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకములు నిర్వహించారు. కళ్యాణంలో పాల్గొన్న మహిళలందరికీ గాజులు, జాకెట్ తాంబూలాలు రత్నాకర్, దంపతుల చేతులమీదుగా అందజేశారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, పద్మావతి దంపతులు, దాడి జగన్ ప్రభాకర్, జీవీఎంసీ 80వ వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్, 81వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మీసౌజన్య రాంబాబు పాల్గొన్నారు.

జాతీయస్థాయి యోగా పోటీలకు ఎంపిక

పతకాలు చూపుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి-చోడవరం రూరల్ : ఈనెల 18, 19, 20 తేదీల్లో పంజాబ్ రాష్ట్రం లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో జరగబోయే జాతీయ స్థాయి యోగా పోటీలకు చోడవరం విద్యార్థులు ఎంపికైనట్లు యోగా గురువు పుల్లేటి సతీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9, 10, 11 తేదీల్లో గుంటూరు జిల్లా నాగార్జున యూనివర్సిటీలో జరిగిన రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో ఆర్టిస్టిక్ సోలో యోగా జూనియర్స్ బాయ్స్ 14 నుండి 18 వయసు విభాగంలో పొట్నూరు పవన్ కుమార్ రాష్ట్ర ప్రథమ స్థానం సాధించారని, ట్రెడిషనల్ యోగ 18 నుండి 28 సీనియర్ బాయ్స్ విభాగంలో కొట్టాపు హరి కిరణ్ మూడవ స్థానం సాధించినట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను యోగా కేంద్రం అధ్యక్షులు పసుమర్తి అశోక్, కోచ్ బోగవిల్లి గణేష్, ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జెరిపోతుల రమణాజీ, యోగా కేంద్ర సభ్యులు, అభినందించారు

ముసలితల్లి అమ్మవారి ఆలయం

14న ముసలితల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని దుప్పుతూరు శివారు ముసలమ్మపాలెం గ్రామంలో ఈ నెల 14న గురువారం ముసలి తల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం చేపట్టినట్లు ఉత్సవ కమిటీ ప్రతినిధులు కూండ్రపు దేముడు, కొండదు, అర్జున తెలిపారు. అదే రోజు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో తప్పెడ గుళ్ళు, కోలాటం, మేళ తాళాలు, చండీయాగం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి చేసి విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న బుద్ధ వెంకన్న

ప్రజాశక్తి-మునగపాక రూరల్

మండలంలోని నాగులపల్లి గ్రామంలోని గౌరీ పరమేశ్వరులను మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావుతో పాటుగా పలువురు తెదేపా నాయకులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజారిటీతో గెలిపించేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎల్లపు భాస్కరరావు, ఉప సర్పంచ్ గోసాల గోవింద్, పోలమర శెట్టినాగు, మల్ల అప్పలనాయుడు, బి రాజునాయుడు, భీమిశెట్టి సత్యనారాయణ, దొడ్డి ప్రకాష్, రంగాల మురళి తదితరులు పాల్గొన్నారు.

బుద్ద వెంకన్నను సత్కరిస్తున్న టిడిపి నేతలు

పోలీసులతో ఎన్నికలను అడ్డుకోలేరు

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రజా సమస్యలపై పోరాడుతున్న జన సైనికులను వైసిపి ప్రభుత్వం పోలీసులతో అణిచివేసేందుకు కుట్రలు చేస్తోందని, దీనిని జనసేన తీవ్రంగా పరిగణిస్తోందని, 90 రోజుల్లో ప్రజలు జగన్ రెడ్డిని బటన్ నొక్కి ఇంటికి పంపిస్తారని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరుచూరి భాస్కరరావు అన్నారు. స్థానిక బైపాస్ రోడ్డు పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైసీపీ నాయకుల సొంత వ్యాపారాలు నిర్వహించుకునేందుకు వైసిపి కొమ్ము కాస్తోందన్నారు. విశాఖ ఎంపీ ఎం వి వి సత్యనారాయణ తన నిర్మాణం కోసం ప్రజలను ఇబ్బందికు గురి చేయడంపై జనసేన ఫిర్యాదు చేసిందన్నారు. జనసేన కార్యకర్తల కోసం పార్టీ చేపట్టిన బీమా సొమ్మును శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం తదితర ప్రాంతాల్లో బాధిత కుటుంబాలకు అందజేయడం జరిగిందని చెప్పారు. వైసిపి కోటలకు బీటలు వాడుతున్నాయని త్వరలోనే 47 మంది వైసిపి శాసనసభ్యులతో పాటు ద్వితీయ శ్రేణి నాయకులు కూడా ఆ పార్టీకి గుడ్ బై చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు బుద్ధి తెచ్చుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కడం మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో జనసేన నాయకులు పావడ కామరాజు, గంట గోవిందు, కొట్ని సూరిబాబు, మజ్జి అర్జున, బంటు రవి, కలగా శ్రీను, జ్యోతుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ చట్టంపై న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి-చోడవరం

ఏపీ ప్రభుత్వ రూపొందించిన 27/2023 ల్యాండ్ టైటిలింగ్ (భూహక్కు) చట్టం పేద, మధ్యతరగతి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు తీవ్ర నష్టం కలిగిస్తుందని, వెంటనే దాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ మంగళవారం చోడవరం కోర్టు వద్ద న్యాయవాదులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా చోడవరం బార్ అసోసియేషన్ కార్యదర్శి కృష్ణవేణి మాట్లాడుతూ ప్రభుత్వం తెచ్చిన చట్టం వలన ధనవంతులు పలుకుబడి గల వ్యక్తులు భూమిని స్వాధీనం చేసుకుంటారని, సామాన్యులు భూహక్కులు కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ అవకతవకలకు పాల్పడినప్పుడు కోర్టును ఆశ్రయించి బాధితులు న్యాయం పొందే వారిని, ఈ చట్టం వలన రెవెన్యూ వారికి సర్వాధికారం ఉండటంతో కోర్టుకు వచ్చే పరిస్థితి లేకపోవడంతో చాలావరకు పేదలు నష్టపోతారని తెలిపారు. వెంటనే ఈ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏజీపీ అల్లు గిరిధర్, న్యాయవాదులు చెల్లూరి కృష్ణమూర్తి, లక్ష్మీనారాయణ, కొల్లి శ్రీను, బి రాజు తదితరులు పాల్గొన్నారు.

67వ సారి చందు రక్తదానం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : అఖిలభారత మెగాస్టార్ చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రతినిధి లాలం చందు 67వ సారి రక్తదానం చేశారు. పలువురికి ఉపయోగపడే లక్ష్యంగా చందు నిత్యం రక్తదానం చేస్తూ ఆదర్శవంత సమాజ హితుడిగా గుర్తింపు పొందుతున్నారు. అతని ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలతో పాటు రక్తదాన కార్యక్రమాలు చేపట్టారు.

పేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు

-అనకాపల్లి ఎంపీ సత్యవతి

ప్రజాశక్తి-రోలుగుంట:పేదలకు సంక్షేమ ఫలాలు అందించడంలో దేశంలోనే ఆంధ్ర రాష్ట్రం ముందుందని అనకాపల్లి ఎంపి భీశెట్టి వెంకట సత్యవతి అన్నారు. సామాజిక బస్సు యాత్రలో భాగంగా మంగళవారం రోలుగుంట మండల కేంద్రం రామాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. వెనుకబడిన వారికి సంక్షేమ పథకాలు అందించడంలో దేశంలోనే రోల్ మోడల్‌గా జగన్ ప్రభుత్వం నిలిచిందన్నారు. అన్ని వర్గాల వారికి కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. సచివాలయం, వలంటీర్ వ్యవస్థ ద్వారా పారదర్శక పాలన అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యేలు పెట్ల ఉమాశంకర్‌గణేష్, గొల్ల బాబురావు, మండల నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అనకాపల్లి ఎంపీ సత్యవతి

నాడు నేడు పనులను పరిశీలించిన సుబ్బారెడ్డి

ప్రజాశక్తి -కొత్తకోట:వైయస్సార్ పార్టీ చేపడుతున్న సామాజిక సాధికార బస్సు యాత్ర చోడవరం నియోజకవర్గంలో మంగళవారం రోలుగుంట మండలం ఎలంకాయలపాలెంలో మొదలైంది. కొత్తకోట, దొండపూడి, టి.అర్జాపురం, మేడివాడ, రావికమతం మీదుగా వడ్డాది చేరుకుంది. వేలాది బైకులతో ర్యాలీగా స్థానిక నాయకులు తరలివెళ్లారు. ఈ బస్సు యాత్రకు ఉత్తరంధ్ర జిల్లాల కన్వీనర్ వై వి.సుబ్బారెడ్డి, ఎంపి సత్యవతమ్మ, ఎంఎల్ఏ ధర్మశ్రీ, నర్సీపట్నం ఎంఎల్ఏ ఉమా శంకర్ గణేష్, ఎంఎల్ సి వరుదు కళ్యాణి, జెడ్పి చైర్మన్ సుభద్ర, వైయస్సా ర్సీపీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, కోలా గురువులు తదితరులకు జడ్పీటీసీ భర్త ఆదిమూర్తి, హైస్కూల్ చైర్మన్ నానాజీ ఘన స్వాగతం పలికారు. కొత్తకోట హైస్కూల్లో నాడు-నేడు నిధులతో జరిగిన పనులను వారు పరిశీలించారు. మంజూరైన నిధుల వివరాలతో పాటు విద్యార్థుల సంఖ్యపై అరా తీశారు. రూ.54లక్షల నిధులు మంజూరయ్యాయని, 565విద్యార్థులు వస్తున్నారని సిబ్బంది చెప్పగా, హైస్కూల్లో అన్ని సౌకర్యాలు ఉండగా తక్కువ మంది వస్తున్నారని ప్రశ్నించారు. తమ స్కూలుకి దగ్గరలో జెడ్. కొత్తపట్నం, దొండపూడి గ్రామాలలో హైస్కూల్స్ ఉన్నాయని తెలిపారు. భవనాలు తక్కువగా ఉన్నాయని అదనపు భవనం మంజూరు చేయాలని కోరగా మంజూరుకు సుబ్బారెడ్డి హామీ ఇచ్చారు. స్కూల్లో ఆట మైదానం అద్వానంగా ఉందని, నిధులు మంజూరు చేయాలని విద్యార్థులు అడుగగా వెంటనే అక్కడే వున్న జెడ్పి చైర్మన్‌తో మాట్లాడి గ్రౌండ్ పిల్లింగ్‌కు నిధులు మంజూరు చేయాలని పేర్కొన్నారు..

పరిశీలిస్తున్న సుబ్బారెడ్డి

గోవింద్‌ను నిర్బంధం చేసిన పోలీసులు

సిపిఎం నేత గృహ నిర్బంధం

ప్రజాశక్తి-రోలుగుట:వైసిపి సామాజిక బస్సు యాత్ర నేపథ్యంలో మండలంలోని సిపిఎం నాయకులను పోలీసులు గృహనిర్బంధం చేశారు. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.గోవిందరావును మంగళవారం ఉదయం 7 గంటల సమయంలో పోలీసులు గృహనిర్భంధం చేశారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ, ప్రశ్నించే వారిని చూస్తే వైసిపి ప్రభుత్వం భయపడుతుందని, అందుకే ఇటువంటి నిర్బంధాలకు పూనుకుంటుందని హెద్దేవా చేశారు. రాజకీయ పార్టీ కార్యకలాపాలకి మా పార్టీకి ఎటువంటి సంబంధం లేదన్నారు. ఇది ప్రభుత్వం కార్యక్రమం కాదన్నారు. రోలుగుంట మండలంలో ఎనిమిది గ్రామాల ప్రజలు ఫ్లోరేడ్ నీరు తాగుతున్నారన్నారు. నీళ్ల ఇవ్వలేని ప్రభుత్వం సామాజిక సాధికార యాత్రలో ప్రజలను మోసం చేస్తుందన్నారు.

భారీ అన్నసమారాధన

ప్రజాశక్తి -కొత్తకోట:రావికమతం మండలంలోని కొత్తకోట గ్రామంలో మంగళవారం నందిశ్వర ఆలయం వద్ద భారీ అన్నసమారాధన నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఏడాది వేమవరపు కుటుంబీకులు గౌరీ పరమేశ్వరుల విగ్రహాలను నందిశ్వర ఆలయంలో పెట్టి అనుపు మహెూత్సవం ఘనంగా నిర్వహిస్తారు. అన్న సమారాధనను సర్పంచ్ లోవరాజు, ఉప సర్పంచ్ దేవా, శివాలయ దేవస్థానం చైర్మెన్ గుమ్ముడు దొరబాబు, స్థానిక నాయకులు శీలం శంకరరావు, బి.వెంకట్, వార్డ్ మెంబెర్ శివాజీ, ఉత్సవ కమిటీ సభ్యులు వేమవరపు రమణ ప్రారంభించారు.

వడ్డిస్తున్న నిర్వాహకులు

రాష్ట్రంలో సంక్షేమ పాలన

పలు చోట్ల ఎపికి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాలు

గొలుగొండలో జెండాను ఆవిష్కరిస్తున్న నేతలు

ప్రజాశక్తి-గొలుగొండ:ప్రజల ఆకాంక్షను నెరవేర్చేలా సిఎం జగన్ పాలన అందిస్తున్నారని గొలుగొండ జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపిపి మణికుమారి అన్నారు. మంగళవారం కొత్తఎల్లవరం గ్రామంలో ఏపికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను ఎగురవేసి అనంతరం డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, పేదల ఆర్థికాభివృద్దే ధ్యేయంగా సీఎం పాలన అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

పభుత్వ పథకాలపై ప్రచారం

ఆనందపురం : మండలంలోని వెల్లంకిలో ఎపికి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలతో కూడిన బోర్డు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. వైసిపి పాలనలో చేపట్టిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ అడపా లవరాజు, సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, ఉప సర్పంచ్ కంచరాపు శ్రీను, భీమిలి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సూర్యనారాయణ, వైసిపి మండల అధ్యక్షుడు బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, బొట్ట.రామకృష్ణ, పిన్నింటి వెంకటరమణ, సత్యం, కాకర వెంకటరమణ, మణిశంకర్ నాయుడు, యర్ర.బంగారు నాయుడు, శినగం దామోదర్ రావు పాల్గొన్నారు.

సీతమ్మధార : వైసిపి ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె.రాజు ఆదేశాలతో వార్డు కార్పొరేటర్ కంపా హనోక్ ఆధ్వర్యంలో ఎపికి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పైడి రమణ, నాయకులు హరి పట్నాయక్ పాల్గొన్నారు.

వేపగుంట : 52వ వార్డు శివనగర్ సచివాలయంలో నగర డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఆధ్వర్యంలో ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆడారి ఆనందకుమార్ పాల్గొన్నారు. రజక వీధిలో రూ.18 లక్షలతో నిర్మించనున్న కళావేదికకు, మద్రిపాలెం ఉడా లేఅవుట్‌లో రూ.16లక్షలతో వార్డు సచివాలయ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 1.65 లక్షలతో అభివృద్ధి చేసిన బిటిరోడ్డును ప్రారంభించారు. వార్డు పరిధిలో రూ.6కోట్లతో చేపట్టిని అభివృద్ధి సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ అల్ఫా కృష్ణ, వార్డు అధ్యక్షులు జియ్యాని మారుతి , వెదుళ్ల శ్రీను, శ్రీదేవివర్మ పాల్గొన్నారు.

ఆనందపురంలో పథకాల బుక్‌లెట్ ఇస్తున్న ముత్తంశెట్టి



చెక్కు అందజేస్తున్న భాస్కర్‌నాయుడు

సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని ఏఎల్ పురం గ్రామానికి చెందిన యర్రంశెట్టి అప్పన్న కుమార్తె కిడ్నీ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతుంది. ఈ మేరకు ఆమెకు సిఎం సహాయనిధి కింద రూ.50వేల చెక్కు మంజూరైంది. మంగళవారం నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు ఆ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పెదపూడి శివసత్యనారాయణ, మజ్జి సత్యనారాయణ, కాళ్ల సత్తిబాబు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న యూనియన్ నేతలు

గ్రామీణ డాక్ సేవక్‌ల సమ్మె

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని ఏఎల్ పురం పోస్టల్ కార్యాలయం ఎదురుగా గ్రామీణ డాక్ సేవక్స్ మంగళవారం నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తపాలాశాఖ ఉన్నతాధికారులు చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారని, తమ న్యాయమైన డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలని కోరారు. 8గంటల పని భారం కల్పించాలని, అదనపు సర్వీస్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పసగడుగుల ప్రసాద్, పి.కృష్ణ, గజరాజు, షణ్ముక్, చిన్నబ్బాయి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

క్రీడా కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-యస్.రాయవరం:రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రంలో భాగంగా క్రీడా కిట్లను ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పంపిణీ చేశారు. మంగళవారం ఉదయం కొరుప్రోలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద మండలంలోని వివిధ గ్రామాల కార్యదర్శులకు ఆయా ఆటల పోటీలకు సంబంధించిన కిట్లను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ నెల 15వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఆడుదాం ఆంధ్రలో భాగంగా క్రికెట్, వాలీబాల్, పుట్‌బాల్, ఖోఖో, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కర్రి సూరివేణి, ఎంపిడివో శ్రీరామచంద్రమూర్తి, ఈవోపిఆర్డీ సత్యన్నారాయణ, కొరుప్రోలు కార్యదర్శి రామలక్ష్మి, తిమ్మాపురం కార్యదర్శి రామిరెడ్డి నాయకులు పోలిశెట్టి పెదఈశ్వర్రావు, మాతా గుర్నాథరావు పాల్గొన్నారు.

తపాలా సిబ్బంది నిరసన

ప్రజాశక్తి - పెదబయలు:తపాలా శాఖ కేంద్ర కమిటీ యూనియన్ పిలుపు మేరకు మంగళవారం స్థానిక సబ్ పోస్ట్ కార్యాలయ వద్ద తపాలా సిబ్బంది నిరసన చేపట్టారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. గ్రాడ్యుటీ 1,50,000 నుండి 5లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కేశవ ప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల ఆందోళన

రావికమతంలో శిబిరానికి ముసుగు వేసిన పోలీసులు

ప్రజాశక్తి - విలేకర్ల యంత్రాంగం

సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ కార్యకర్తలు అనకాపల్లి, విశాఖ జిల్లాల్లో నిరసన చేపట్టారు. ప్రాదయాత్రలో సిఎం జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని నినాదాలు చేశారు.

రావికమతం : సమస్యలను పరిష్కరించాలని స్థానిక ప్రాజెక్టు కార్యాలయ సమీపంలో అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. వారినుద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు మాట్లాడారు. కనీస వేతనం ఇవ్వాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కార్యదర్శి సత్యవేణి, నాయకులు వరలక్ష్మి, భాగ్యలక్ష్మి, సూర్యకాంతం, కమల, రామేశ్వరి, అమ్మాజీ, సిఐటియు జిల్లా నాయకులు సత్యవతి పాల్గొన్నారు.

నిరసన కనబడకుండా పరదా

అంగన్‌వాడీల ఆందోళన బయటకు కనిపించకుండా ఇక్కడ పరదా కట్టారు. మంగళవారం వైసిపి సామాజిక సాధికార బస్సుయాత్ర ఈ ప్రాంతంలో సాగింది. ఈ క్రమంలో ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కడా లేదని చూపేందుకు స్థానిక అధికార పార్టీ నాయకులు ప్రయత్నించారు. అంగన్‌వాడీల నిరసన బయట ప్రపంచానికి కనబడకుండా స్థానిక పోలీసులు, నాయకులు ఇలా పరదా కట్టారు. దీనిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ తీరుపై సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు మండిపడ్డారు.

మాడుగుల: సిఐటియు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సమ్మెకు దిగింది. మంగళవారం ఈ మేరకు మాడుగుల, చీడికాడ మండలాలకు సంబంధించి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సభ్యులు స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి సమ్మెలు కొనసాగుతాయని, ప్రభుత్వం తమ సమస్యల విషయమై 12 అంశాలతో కూడిన డిమాండ్లను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మూకుమ్మడి సమ్మెపై రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జవాబు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే సమ్మెను వివిధ రకాలుగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రెండు మండలాల అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)సభ్యులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు

సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి లోకనాథం

ప్రజాశక్తి- కశింకోట :కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఐసిడిఎస్‌కు తగిన నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేస్తుందని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం విమర్శించారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు సమ్మెలో భాగంగా కశింకోట ప్రాజెక్టు కార్యాలయం వద్ద జరిగిన నిరాహార దీక్షా శిబిరాన్ని లోకనాథం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐసిడిఎస్‌కు నిధులు లేక దేశంలో పోషకాహార లోపం కొనసాగుతుందని, ఆకలితో అలమటించే వారి సంఖ్య పెరిగి మన దేశ స్థానం ప్రపంచంలో దిగజారిందని పేర్కొన్నారు. రకరకాల పథకాల పేర్లతో మభ్యపెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు నాణ్యమైన సరుకులను సరఫరా చెయ్యడం లేదన్నారు. అనేక యాప్‌లు పెట్టి వర్కర్లపై తీవ్ర పని ఒత్తిడి పెంచిందని, దీంతో ప్రీ స్కూల్ నిర్వహణకు కూడా ఆటంకంగా మారిందని తెలిపారు. తక్షణమే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు డిడి.వరలక్ష్మి, సిఐటియు జిల్లా నాయకులు డి.శ్రీనివాసరావు, అంగన్వాడీ యూనియన్ మండల అధ్యక్షులు తునూజ, పెద్ద సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కశింకోటలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం

భీమిలిలో
మాట్లాడుతున్న ఆర్‌కెఎస్‌వి కుమార్

నక్కపల్లి:సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీలు సమ్మెబాట పట్టారు. నక్కపల్లి ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు, హెల్పర్లు మంగళవారం నిరవధిక సమ్మె చేపట్టారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు అంగన్వాడీలకు జీతాలు పెంచి చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రాడ్యుటి, పెన్షన్ అమలు చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ, జనసేన నాయకులు లక్ష్మీ శివకుమారి, నాయకులు కోసూరి నాని బాబులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.దుర్గారాణి, యూనియన్ నాయకులు బి.సుబ్బలక్ష్మి, బి.నాగేశ్వరరావు, పి.రమణమ్మ, కవిత, కె.నూకరత్నం, వై.సత్యవణి పాల్గొన్నారు.

గొలుగొండ:స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీలు ధర్నా చేపట్టారు. సిఐటియు జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు మంగతాయి, మండల కమిటీ అధ్యక్షురాలు భ్రమరాంబ మాట్లాడుతూ, అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలన్నారు.గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి, ఈరెల్లి చిరంజీవి పాల్గొన్నారు.

అంగన్వాడీల నిరసనలు

కె.కోటపాడు : అంగన్‌వాడీ యూనియన్ల రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం సమ్మె చేసిన అంగన్వాడీలు స్థానిక అంగన్వాడీ ప్రాజెక్టు ఆఫీసు భారీ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అంగన్వాడీల కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు లీడర్లు కుమారి, ఎం లక్ష్మి, బి ఇందిర, ఏ ఈశ్వరమ్మ, వరలక్ష్మి, కోమలి, అమ్మాజీ, సిఐటియు నాయకులు నాయుడు బాబు, రొంగలి ముత్యాల నాయుడు, ఎర్ర దేవుడు తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం : సబ్బవరం ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, యూనియన్ నాయకురాలు వివి రమణమ్మ, ఎం రమణి, బి, రమణమ్మ, సిహెచ్ దేవి, జి అమ్మాజీ, ఎస్ జగదీశ్వరి, ఆర్ఎస్ లక్ష్మి, డి పుష్పదేవి, ఎం వరలక్ష్మి వ్యకాస జిల్లా ఉపాధ్యక్షురాలు ఉప్పాడ సత్యవతి, ఎం. గౌరేష్, కోటి పాల్గొన్నారు.

సిఐటియు మద్దతు

అనకాపల్లి : రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కార్యకర్తలు, మినీ కార్యకర్తలు, ఆయాలు చేస్తున్న నిరవధిక సమ్మెకు సిఐటియు అనకాపల్లి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేసింది. ఈ మేరకు సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.శంకర్రావు, జి.కోటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేసి సమ్మె విచ్ఛిన్నం చేయాలని చూసిందని, ఐక్యంగా అంగన్వాడి ఉద్యోగులందరూ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

విశాఖపట్నం : మద్రిపాలెం వద్దనున్న ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో చంటి పిల్లలతో సహా అంగన్‌వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలంటూ పెద్దపెట్టున నినదించారు. కార్యక్రమంలో ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) విశాఖ జిల్లా గౌరవాధ్యక్షులు పి.మణి, అధ్యక్షులు వై.తులసి, నాయకులు శోభారాణి, వెంకటలక్ష్మి, ఇందిర, నాగేశ్వరి, ఎఐటియుసి నాయకులు బి.శ్యామల పాల్గొన్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను జగన్ సర్కారు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

భీమునిపట్నం: అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద ధర్నాలో మాట్లాడుతూ, అంగన్వాడీల డిమాండ్లను నెరవేర్చేవరకు సమ్మె కొనసాగుతుందని, తలెత్తే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ధర్నాలో యూనియన్ జిల్లా కోశాధికారి పి పద్మావతి, నాయకులు శ్రీదేవి, శాంతి కుమారి, శ్రీ గౌరి, ధనలక్ష్మి, సుగుణ, నూర్జహాన్, పార్వతి, సిఐటియు జోన్ అధ్యక్షులు రవ్వ నరసింగరావు పాల్గొన్నారు

పెందుర్తి : సమస్యల పరిష్కారానికి అంగన్వాడీల సమ్మెలో భాగంగా స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సిఐటియు విశాఖ జిల్లా కార్యదర్శి బి.జగన్, యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎల్.దేవి, గౌరవ అధ్యక్షురాలు కె.బృంద, నాయకులు బి.భవాని, ఆర్ అనిత, సరస్వతి, కళ, చిన్నమ్మలు, సోమేశ్వరి, వేణు, జ్యోతి, గంగ, సిఐటియు పెందుర్తి జోన్ నాయకులు అప్పలనాయుడు, శంకరరావు పాల్గొన్నారు.

మాడుగులలో మాట్లాడుతున్న సిఐటియు అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు

నక్కపల్లిలో నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీలు